ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 02, అక్టోబర్ 2023 16 పేజీలు





# ఖమ్మం జిల్లా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు మాతృవియోగం

**వైరా, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** వైరా మండలం కొష్టాల గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాతృమూర్తి లింగాల కరుణమ్మ(65) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు

2వ పేజీలో...

# సార్వత్రికకు రెఫరెండంగా సింగరేణి ఎన్నికలు

## సార్వతిక్ర ఎన్నికల్లో 15 నుంచి 20 సీట్లపై ప్రభావం



- కోల్‌బెల్ట్ ఏరియాల్లో హీటెక్కనున్న ప్రచారహోరు
- రాజకీయ పార్టీల అభ్యర్థులకు తలకుమించిన భారమేనా
- ఎన్నికలను వాయిదా వేయాలంటూ మెజార్టీ సంఘాల డిమాండ్
- నోటిఫికేషన్ విడుదలయ్యాక సాధ్యమయ్యేనా

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణిలో ఎన్నికల నగారా మోగడంతో వచ్చే ఫలితాలతో ఆ ప్రభావం కోల్ బెల్ట్ ఏరియా ప్రాంతాల్లో సార్వత్రిక ఎన్నికలపై పడనుందనేది చెప్పకనే చెప్పొచ్చు. మరో 4నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తమవుతూ సీట్ల కేటాయింపుల్లో తలమునకలైన నేపథ్యంలో సింగరేణిలో వచ్చే నెల 28వ తేదీన

2వ పేజీలో...



2 లో..

# సభ్యత మరిచి కేటీఆర్ వాడిన భాష దురదృష్టకరం

**ప్రభాతవార్త, ఖమ్మం** బాద్యత కలిగిన ఐటి మంత్రి కేటీఆర్ అడ్డగోలుగా కాంగ్రెస్ పార్టీపై సభ్యత మరచి వాడిన భాష దురదృష్టకరమని సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మ డిసిసి కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ చదువుకున్న వ్యక్తని ఆయన మాట్లాడిన భాషా ప్రవర్తన ఇకనైనా మార్చుకోవాలని హెచ్చరించారు. మీకంటే నేను భాషను ఎక్కువగా ప్రయోగం చేయగలనని నాకు ఖమ్మం జిల్లా సభ్యత సంస్కారం అడ్డువస్తుందని హితవు పలికారు. ఖమ్మం జిల్లా సభల్లో మంత్రి కేటీఆర్ ఏకమొత్తంగా కాంగ్రెస్

- మీకంటే ఎక్కువ భాషను ప్రయోగించగలను
- ఖమ్మం జిల్లా సభ్యత, సంస్కారం అడ్డువస్తుంది
- కాంగ్రెస్‌పై మంత్రి కేటీఆర్ మొసలికన్నీరు
- విలేకరుల సమావేశంలో సిఎల్పీ నేత భట్టి



2 లో..

# పతనం దిశగా.. పామాయిల్

- టన్నుకి ధర భారీగా తగ్గనున్నదా
- పది రోజులుగా పేమెంట్లు ఆపేసిన సమాఖ్య
- 5 శాతం అదనంగా వంటనూనెల దిగుమతులు
- ఇంపోర్ట్ డ్యూటీ లేనందున దేశీయ ఉత్పత్తులకు వెన్నుపోటు
- ఆందోళనలో టిఎస్ ఆయిల్‌ఫెడ్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త** పోయిన ఏడాది జూన్ జూలై మాసాల్లో టన్ను ముడి పామాయిల్ ధర రూ. 23వేలకు మించి పలికింది. ఇంకేముంది ఈరంగంలో విస్తరణ ఊపందుకుంది. బ్లాక్‌లో ఎంత రేటు పెడతామన్నా., ఒక్క మొక్క దొరికే పరిస్థితి లేకుండా పోయింది. ఐతే ఈ మురిపెం ఎన్నాళ్ళో నిలబడలేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ఈ రేట్లు తాత్కాలికమనే విషయం కేవలం రెండు నెలల వ్యవధిలోనే తేలిపోయింది. 2022-ఆగష్టు నుంచి ధరల పతనం మొదలై., ఈరోజుకి అంటే 2023-సెప్టెంబర్ చివరి కల్లా టన్ను పామాయిల్ ధర



2లో...

# కరువైన.. ఖాకీల నిఘా..

- ఫంక్షన్ హాల్‌లో బీభత్సం
- ఆలస్యంగా రంగంలోకి దిగిన పోలీసులు
- పదిమందిని అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు
- భయాందోళనకు గురైన ప్రజలు
- పోలీసుల తీరుపై భక్తులు, ప్రజల ఆగ్రహం

**పాల్వంచ, ప్రభాతవార్త:** అప్పటి వరకు ప్రశాంతంగా జరుగుతున్న ఫంక్షన్‌లో ఒక్కసారిగా బీభత్సం జరిగింది... ఫంక్షన్‌కు వచ్చిన వారంతా అవాక్కయ్యారు... అసలు

# డీసీపీ బోస్ స్వచ్ఛంద పదవీ విరమణ

## సుడా చైర్మన్‌గా నియమించే అవకాశాలు?

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త**



జిల్లా అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ ప్రకటించారు. స్వచ్ఛంద విరమణ కోసం ఆయన చేసుకున్న దరఖాస్తును ప్రభుత్వ ఆఘమేఘాల మీద ఆమోదించడం కూడా జరిగిపోయింది. సుడా చైర్మన్ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో బోస్‌ను ఆ పదవి వరించబోతున్నట్లు సమాచారం.



9లో...

# అధికారిక లాంఛనాలతో హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి అంత్యక్రియలు

## హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ప్రమాదశాత్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భౌతిక కాయానికి

# సార్వత్రికకు రెఫరెండమ్‌గా సింగరేణి ఎన్నికలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికలంటూ ఏకంగా నోటిఫికేషన్ విడుదల చేసిన తరుణంలో కార్మిక సంఘాల అనుబంధ రాజకీయ పార్టీలకు కత్తిమీద సాములా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 119 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 15 నుంచి 20 ఎమ్మెల్యే సీట్లు కోల్‌బెల్ట్ ఏరియాల్లోనే ఉండటంతో ఇప్పుడు రాజకీయ పార్టీలు సింగరేణిలో సత్తాచాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సింగరేణి ఎన్నికల ఫలితాలు కేవలం సింగరేణి ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రంలోను పలుప్రాంతాల్లో సైతం ప్రభావం చూపనున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి ఎన్నికలంటే ఫలితలాపై అందరూ ఆసక్తిగా ఎదరుచూస్తారు. ఈ తరుణంలో ఒక వైపు అధికారాన్ని మూడోసారి చేజిక్కిచ్చుకునేందుకు భారసా ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి సార్వత్రిక ఎన్నికల ప్రచారహోరును ప్రారంభించడం. మరోవైపు కాంగ్రెస్, భారసా ఎలాగైనా భారసాను ఓడించి అధికారాన్ని ధక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐతే అంతకు ముందుగానే సింగరేణి ఎన్నికలు రావడంతో ఆయా పార్టీల అనుబంధ కార్మిక సంఘాలతో సింగరేణిలో ఎన్నికల్లో గెలుపు గుర్రాలుగా నిలిచేందుకు చేయాల్సిన వ్యూహాలపై చర్చలు, కార్మికులను ఏవిధంగా ఆకట్టుకోవాలనే దానిపై ప్రణాళికలను రూపొందిస్తున్నారు. సింగరేణిలో ఎన్నికలకు కేవలం 28 రోజుల వ్యవధి మాత్రమే ఉండటం వెనువెంటనే మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఎలాగైనా ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటికే తెబొగకాసం లాభాల వాటాన 32 శాతం, ఏరియర్స్ ప్రకటించడంతో ఎన్నికల మ్యానిఫేస్టోలో మరిన్ని ఆకర్షణీయమైన హామీలను గుప్పించే అవకాశం లేకపోలేదు. ఇక ఈ ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఎక్కువకాలం గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చాక తెబొగకాసమే రెండు దఫాలుగా గెలివడం చెప్పుకోదగ్గ విషయషం. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగో సిపిఐతో కాంగ్రెస్ పొత్తు ఒకే ఐతే ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీల కలయిక ఈ దఫా ఎన్నికల్లో భారసా అనుబంద సంఘమైన తెబొగకాసకు ఇబ్బందులు తప్పవనే చెప్పొచ్చు. గతంలో ఎన్నడు ఇటువంటి పరిస్థితులు ఎదురవ్వకపోవడంతో రాజకీయ పార్టీలు అంతగా గుర్తింపు సంఘం ఎన్నికల్లో తలదూర్చేవి కాదు. గడిచిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి సంస్థను ఆధీనంలో ఉంచుకునేందుకు భారసా మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను ప్రచారంలో దింపినప్పటికీ ఈ సారి మాత్రం అంతకంటే ఎక్కువగానే శ్రమించాల్సిన అవసరం ఏంతైనా ఉందనేది చెప్పకనే చెప్పొచ్చు. ఈ సారి కాంగ్రెస్, భాజాపా సైతం సింగరేణిలో పాగా వేసేందుకు సార్వత్రిక ఎన్నికలపై పట్టుసాధించేందుకు ముందస్తుగా సింగరేణిలో ఎలాగైనా గెలిచేందుకు భారీగానే కసరత్తు చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. సింగరేణి ఎన్నికల్లో తెబొగకాసంను మట్టికరిపిస్తే భారసాను కోల్ బెల్ట్ ప్రాంతంలో ఓడించేందుక సులభతరమవుతుందనే యోచనలో ఉన్నారనేది వాస్తవం. అందులో బాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు కోల్ బెల్ట్ ఏరియాలైన మందమర్రి, మంచిర్యాల, రామగుండం, శ్రీరాంపూర్,గొల్లెట్, భూపాలపల్లి తదితర ఏరియాల్లో,కార్మికులకు దసరా బోనాంజోతోపాటు సింగరేణి ఎన్నికలు మాంచి కిక్కునున్నాయనే చెప్పొచ్చు.

### ఎన్నికలు వాయిదా పడేనా..?

మొన్నటి వరకు సింగరేణిలో ఎన్నికలను నిర్వహించాలంటూ స్వరం వినిపించిన కార్మిక సంఘాలు ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఒక్కసారిగా స్వరాన్ని మార్చాయి. ఇప్పుడు ఎన్నికల నిర్వహణ సరికాదని ఎన్నికలను వాయిదా వేయాలంటూ 18 కార్మిక సంఘాలలో 16 కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఇప్పిటీకే ఏఐటీయూసీ, బీఎంఎస్ మినహా కార్మిక సంఘాలన్నీ ఎన్నికలను నిలుపుదల చేయాలంటూ ఎన్నికల సంఘానికి వినతి పత్రాన్ని సైతం అందజేశాయి. ఇదిలా ఉంటే ఇటు యాజమాన్యం సైతం ఎన్నికలను నిలుపుదల చేయాలంటూ కోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్టు సమాచారం. యాజమాన్యం, కార్మిక సంఘాలతో ఎటువంటి సమావేశం నిర్ణయించకుండా అభిప్రాయాలను తీసుకోకుండానే ఏకపక్షంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదనే వాదనతో ఎన్నికల వాయిదాపై గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# పతనం దిశగా పామాయిల్

**(మొదటి పేజీ తరువాయి..)**

రూ.13వేల26 ల వద్ద నిలిచింది. ఈ నెలాఖరు దాకా ఈరేటే ఇస్తారు. కాగా 2023-అక్టోబర్ ధర మాత్రం భారీగా పతనమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మెట్రిక్ టన్నుకి గరిష్ఠంగా రూ.1000 దాకా తరుగుదల ఉండొచ్చని ఫెడరేషనే కంగారు పడుతున్నది. నిజానికి ఈ రోజు అంటే 01.10.2023 తేదీన ఈ విషయంలో ఒక ప్రకటన రావాల్సి ఉన్నది. నిజంగా ఇంత తరుగుదల ఉంటుందా లేక కాస్తేదైనా రైతుకి ఐరట కలిగే వార్త వస్తుందా అని అందరూ ఆశగా ఎదురు చూస్తున్నారు. బహుశా ఆదివారం శెలవు కావడం మూలాన సెప్టెంబర్-2023 మాసపు ఎఫ్ఎఫ్‌బి ధర ఖరారు కాలేదంటున్నారు. ఒకవేళ టన్ను ధర భారీగా తగ్గితే కనుక ఒకేసారి ఇంతిలాంటి సంక్షోభం మునుపెన్నడూ రానట్లే. ఇందుకు కారణాలను వెదికినప్పుడు విదేశాలు మనకు కారుచౌకలో వంటనూనెలను సరఫరా చేస్తుండటమే. భారతదేశం దిగుమతి సుంకాన్ని ఎత్తివేసి.,రెడ్‌కార్పెట్ వేసి, దేశీయ ఉత్పత్తుల కుత్తుకలు కత్తిరించడం వల్లనే ఈ అవస్థలు తప్పడంలేదనేది సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు. ఐతే రైతేమో తన ప్రయోజనాలు చూసుకుంటాడు. ప్రభుత్వాలు మాత్రం మొత్తం ప్రజల వంటనూనెల అవసరాలు, వారికి చౌకగా అందించాలనే కోణంలోనే దృష్టి పెడతాయి. ఈరెంటిలో దేన్నీ తప్పని అనలేము. అలా అని పూర్తిగా సమర్థించనూ లేము. ఇంతకీ అంతర్జాతీయ మార్కెట్‌లో ఏం జరుగుతున్నదో చూద్దాం.

### 5శాతం అదనంగా పెరిగిన దిగుమతులు:

గడచిన ఆగష్టు మొదలుకుని ప్రస్తుత సెప్టెంబర్ మాసం మధ్య వరకూ (ఫోర్ట్‌నైట్) మన దేశం పలు వంటనూనెల దిగుమతులను గణనీయంగా పెంచింది. పామాయిల్-సోయాబీన్-సన్‌ఫ్లవర్-నూనెల విషయంలో అంతకుముందు కన్నా 5శాతంకన్నా అధికంగా ఇంపోర్ట్స్ ని పెంచి పెద్దఎత్తున నిల్వలు చేసుకోవడం మొదలెట్టింది. ఆగష్టు ముందు వరకూ వివిధ ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీలు ఒక మిలియన్ మెట్రిక్ టన్ను ఆయిల్స్‌ని స్టోర్ చేసుకోగా, ఒక్క ఆగష్టులోనే ఇది 1.85మిలియన్ టన్నులకు ఎగబాకినట్లు ఎకనామిక్‌టైమ్స్ వెల్లడించింది. రానున్న పండుగల అవసరాలకోసం ఇంతపెద్దమొత్తంలో సేకరణ జరిపినట్లు ఇండియన్ ట్రేడ్ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఇందులో పామాయిల్ శాతం 60కి పైగా ఉండి ఇది ఆగష్టు చివరి నాటికి 1.09 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1.12 కి పెరిగింది. సన్‌ఫ్లవర్ 11.5శాతం ఇంపోర్ట్స్ పెరుగుదల నమోదు చేసుకుని ఇది 3లక్షల65వేల టన్నులుగాను, అలానే సోయాబీన్ 3.7శాతం పెరుగుదలతో 3లక్షల55వేల టన్నులుగాను ఉన్నది. గడచిన 7 మాసాల వ్యవధిలో ఇదే అత్యధికం. ఇండోనేషియా-మలేషియా-థాయ్‌ల్యాండ్-నుంచి పామాయిల్, అలానే అర్జెంటీనా-బ్రెజిల్-రష్యా-ఉక్రెయిన్- ల నుంచి సన్‌ఫ్లవర్, సోయా అయిల్స్‌ని మనం దిగుమతి చేసుకుంటున్నాం. దిగుమతి సుంకాన్ని భారతదేశం పూర్తిగా ఎత్తివేయడం వల్ల దేశీయ మార్కెట్లు బార్లా తెరుచుకున్నాయి. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఉంది. ఈ వంట నూనెల అంశంలో దేశీయ ఉత్పత్తుల కన్నా గరిష్ ్ంగా 5నుంచి8శాతం దాకా ప్రభుత్వాలకు ధరలు కలిసి వస్తున్నాయని మార్కెట్ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఆ కారణంగా వినియోగదారులకు కూడా కాస్త చౌకధరల్లో వంటనూనెలు అందించాలని ప్రభుత్వం చూస్తున్నది. ఉదాహరణకు మలేషియా, ఇండోనేషియాల్లో, పామాయిల్ రంగాన్నే చూసుకుంటే వారికి ఉత్తత్తి వ్యయం బాగా తగ్గుతుంది. ఏడాదిలో 8మాసాల వరకూ నిలకడ గల వర్షపాతం, సారవంతమైన నేలల వల్ల ఎరువుల వినియోగం తగ్గడం, స్థిరమైన ఉత్పత్తులు ఇలాంటి సానుకూలతల మూలంగా వాళ్ళు వంటనూనెలను చౌకగా ఇవ్వగలరు. మిగిలిన సోయాబీన్-సన్‌ఫ్లవర్ విషయాల్లో ఇంచుమించు ఇవే పరిస్థితులు ఉంటాయి. కాబట్టి దేశీయ ఉత్పత్తుల వైపు ప్రభుత్వాలు చూసే పరిస్థితి లేదు. పైగా ఇప్పుడు ఎన్నికల సీజన్ కాబట్టి వాళ్ళకి వినియోగదారులే ప్రధానం. అవి పూర్తయ్యాక మళ్ళీ రైతువంకన చూస్తేకనుక మంచి రోజులు వస్తాయి. అప్పటిదాకా ఇలానే కాలం గడపాలి.

### పదిరోజులుగా నిలిచిన పేమెంట్లు:

గడచిన సెప్టెంబర్-20 తేదీ తరువాత ఇంతవరకూ తెలంగాణా ఆయిల్‌ఫెడ్ రైతుల ఖాతాల్లో పేమెంట్లు వేయలేదు. ఎప్పుడు వేస్తారో కూడా సమాచారం ఇవ్వడం లేదు. ధరల్లో తీవ్ర వ్యత్యాసం ఉంటుందనే అనుమానాల నేపథ్యంలో యాజమాన్యం చెల్లింపులు ఆపేసిందని చెబుతున్నారు. బహుశా 2 వ తేదీకూడా శెలవే కావడంతో ఇంక మంగళవారం నుంచి మోక్షం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఏది ఏమైనా రైతుల విషయంలో ప్రత్యేకించి సన్నచిన్న కారు రైతుల విషయంలో హైద్రాబాద్ కాసింత చులకన ధోరణినే అవలంబిస్తున్నట్లు అసంతృప్తి ఉన్నది. ఇందుకు చిన్న ఉదాహరణని గమనిస్తే.,అశ్వారావుపేట ఫ్యాక్టరీలో గెలలు కుళ్ళిపోతున్నట్లు, మితిమీరిన నిల్వలు పేరుకుపోయినట్లు ప్రభాతవార్త మాత్రమే కథనాన్ని వెల్లడించిన క్రమంలో.,ఉన్నట్టుండి 26.09.2023 నుంచి ఇక్కడ ఫ్రూట్ తీసుకోవడం ఆపేశారు. కనీసం ఈ సమాచారాన్ని రైతులకు చెప్పాలి కదా. అబ్బే ఎవ్వరికీ అవసరం లేదు. సదూర ప్రాంతాలనుంచి శ్రమించి అశ్వారావుపేట యూనిట్‌కి ముడిపామాయిల్ గెలలను తెచ్చిన ట్రక్కులన్నీ అప్పారావుపేట కు వాపస్ చేశారు. గేటువద్దకు వచ్చేదాకా రైతుకి ఈ విషయం తెలియదు. నానా అవస్థలు పడ్డారు. పడితే యాజమాన్యానికి వచ్చిన నొప్పేమీ లేదుకదా. ఇలాంటి మరెన్నో అసమానతలను ఇకపై ప్రభాతవార్త సీరియల్‌గా అందించడం జరుగుతుంది. రాష్ట్రమంతా ఆయిల్‌పాం ని అద్భుతంగా విస్తరించేస్తున్నామంటూ.,పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్న నేపథ్యంలో, దాంట్లోని వ్యవస్థాపక లోపాలను సమస్త ఆధారాలతో రైతుల ముందుంచడానికి ప్రయత్నిస్తాం.

# కరువైన ఖాకీల నిఘా...

అక్కడేం జరిగిందే కూడా తెలియక చాలా మంది పరుగులంకించుకున్నారు... అసలు ఆ గొడవ గురించి తెలుసుకునే సమయం కూడా లేకపోయింది... క్యాటరింగ్ సరిగా నిర్వహించడం లేదని విందు ఏర్పాటు చేసిన వారు అనడంతో క్యాటరింగ్ చేసే వారు ఒక్కసారిగా కోపోద్రిక్తులయ్యారు. క్యాటరింగ్ స్టాఫ్ బీభత్సం సృష్టించారు. క్యాటరింగ్ బాగా లేదని చెప్పడం కూడా తప్పేనా... తామే డబ్బులు పెట్టి వారిని క్యాటరింగ్ పని కల్పిస్తే తమపై విరుచుకు పడటం ఏంటని సదరు విందు ఏర్పాటు చేసిన వారు ఆరోపిస్తున్నారు... పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి దేవాలయానికి వచ్చిన వారంతా ఈ విషయం తెలుసుకున్న భయాందోళనకు గురయ్యారు. మరీ బీభత్సంగా ఏదో ఒక పాత కక్షలు ఉన్నట్లు... లేదా గతంలో తమ మధ్య ఏదో ఒక గొడవ జరిగి ఉందా... ఆ కోపాన్ని వీరు మనస్సులో పెట్టుకొని గొడవ పడ్డారా అన్నట్లుగా బీభత్సంగా కొట్టుకున్నారు. కర్రలు, చేతికి ఏది అందితే దానితో ఫంక్షన్ నిర్వాహకులపై క్యాటరింగ్ స్టాఫ్ విరుచుకు పడ్డారు. ఇదంతా సినీ ఫక్కీలో దాడి చేశారు...

క్యాటరింగ్ సరిగా నిర్వహించడం లేదని విందు ఏర్పాటు చేసిన జక్కిరెడ్డి వేణుగోపాలరెడ్డి తరపు వారు చెప్పడంతో క్యాటరింగ్ స్టాఫ్ బీభత్సం సృష్టించారు. కర్రలతో విచక్షణా రహితంగా విందు ఏర్పాటు చేసిన వారిపై దాడి చేశారు. పంక్షన్ హాల్‌లో భయానక వాతావరణాన్ని సృష్టించారు. సినీ ఫక్కీలో దాడి చేసి పలువురిని గాయపర్చారు. ఈ దాడిలో నలుగురు తీవ్రంగా గాయపడగా వారిని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో అతనిని కొత్తగూడెంలోని ఆస్పత్రికి తరలించారు. ఫంక్షన్ ఏర్పాటు చేసుకున్న జక్కిరెడ్డి వేణుగోపాలరెడ్డి ఫిర్యాదు మేరకు ఘర్షణకు కారకులైన రాకేష్, మహేందర్, చందులాల్, అజయ్, సాయి తదితరులు మొత్తం పదిమందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై జంపాల కార్తీక్ తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నింధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

- కనపడని ఖాకీలు...

జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రాల్లో పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయం ఒకటిగా చెప్పవచ్చు. ఎంతో ప్రాచుర్యం పొందిన అమ్మవారు. ప్రతీ ఆదివారం ఆలయంలో భక్తులు పోటెత్తుతారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. చాలా మంది సెలవుదినాలు కావడంతో ఆదివారం నాడు, ప్రభుత్వ సెలవులు ఉన్నప్పుడు ఏదో ఒక ఫంక్షన్‌ను ఏర్పాటు చేసుకొని కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి చిన్నపాటి ఫంక్షన్లు ఏర్పాటు చేసుకుంటారు. అలా అన్ని విధాలుగా ఆలయం వద్ద ఫంక్షన్లు, రద్దీ ఉంటున్నందున పోలీసుల జాడ కనపడటం లేదని పలువురు చెప్తున్నారు. అయితే భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించాల్సి ఉన్నా కానీ పాల్వంచ పోలీసుల జాడ ఎక్కడా లేదు. అదే పోలీసులు పెట్రోలింగ్ చేసి ఉంటే ఆ సమయంలో గొడవ సద్దుమణిగి ఉండేదని, గొడవ ఇంత బీభత్సం అయి ఉండేది కాదని పంక్షన్ నిర్వాహకులు చెప్తున్నారు. తాము ఎంతో ముచ్చటగా ఫంక్షన్లు ఏర్పాటు చేసుకొని, డబ్బులు ఖర్చు చేసుకొని సంతోషంగా గడుపుదామని వస్తే... తీరా క్యాటరింగ్ నచ్చలేదని చెప్పినందుకు తమపై దాడి చేయడం ఏంటని బాధితులు ఆరోపిస్తున్నారు.

- ఆలస్యంగా రంగంలోకి దిగిన పోలీసులు

పోలీసుల తీరును చూసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకంటే ఎక్కడైనా సరే సంఘటనా జరిగిన తర్వాత ఆలస్యంగా పోలీసులు రంగంలోకి దిగుతున్నారని పాల్వంచ ప్రజలు ఆరోపిస్తున్నారు. పాల్వంచలో యధేచ్చగా గంజాయి, గుట్కా, మద్యం, బెల్టు షాపులు, గొడవలు, చిన్న చిన్న గొడవలు జరుగుతున్నా కానీ పోలీసులు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో యువకులు మద్యం మత్తులో రోడ్లపై బర్త్‌డే ఫంక్షన్లు చేయడం, ఆ సమయాల్లో ప్రజలకు అంతరాయం కలిగించడం, గొడవలు జరిగే ప్రాంతాలపై పోలీసుల నియంత్రణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని పట్టణ ప్రజలు పోలీసుల తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచలో ఇటీవల సినిమా థియేటర్‌లో జరిగిన సంఘటనలో తలపగులగొట్టారు, జయమ్మ కాలనీలో కూడా జరిగిన గొడవలు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు. పోలీసులంటే రౌడీ షీటర్లకు భయం లేకుండా పోతోందని ఈ సంఘటనలు చెప్పకనే చెప్తున్నాయి. జిల్లా పోలీస్‌బాస్ స్పందించి పాల్వంచ పోలీసుల తీరుపై దృష్టి సారించాలని పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.

# సభ్యత మరచి కేటీఆర్ వాడిన భాష దురదృష్టకరం

పార్టీని మొసలినక్క పార్టీ అని వాడిన పదజాలం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు చెప్పుకోవడంలో తప్పులేదని కేటీఆర్ సత్తుపల్లి, గుబ్బగుర్తి, ఖమ్మం సభల్లో ఏకదాటిగా పార్టీని తూలనాడి ఏకవచనంతో అసందర్భ ప్రేలాపనలు మాట్లాడిన తీరు దురదృష్టకరమన్నారు. పదేళ్ల పరిపాలనలో బహుళ ప్రాజెక్టు ఒక్కటైనా కట్టారా అని ఆయన ప్రశ్నించారు. అధికారం ఉందని విపక్ష పార్టీల నాయకులను పోలీసులతో గృహనిర్భంధంలో ఉంచడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. మంత్రి హోదాలో పోలీసుల వలయంలో పర్యటన చేయడం ఎంత భయం కనిపించిందో దీనిని బట్టి తేటతెల్లం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీలాగ నియంతృత్వంగా వ్యవహరించి ఉంటే రాజకీయంగా మీలాంటి వాళ్లు ఈ దేశంలో పుట్టి వుండేవారే కాదన్నారు.

చేతులో మైకు ఉందని నోటికి వచ్చినట్లు మాట్లాడి వెళ్లిపోవడం రాజకీయ నాయకుడి లక్షణం కాదని ప్రశ్నించే ప్రజలు ఉండాలని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు.

గృహనిర్భంధం చేసి పోలీసులను అడ్డుగా పెట్టుకోవడం సరికాదని వచ్చేఎన్నికలలో ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్దంగా వున్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్‌జావీద్, జిల్లా మైనారిటీ సెల్ సయ్యద్ హుస్సేన్ నాయకులు చోటే బాబా, వీరారెడ్డి, శేఖర్ గౌడ్, రాయల నాగేశ్వర్రావు, వీరభద్రం, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు మాతృవియోగం

**(మొదటి పేజీ తరువాయి..)**

రవిచంద్ర, ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్, ఖమ్మం మేయర్ నీరజ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఆర్‌జెసి.క్రిష్ణ, పగడాల నాగరాజు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరి వెంట వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మధిర మార్కెట్ కమిటీ చచైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రామారావు, కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, బిడికె.రత్నం, వనమా చిన్ని, దేవరాజు, ప్రేమ్‌కుమార్, సురేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో భారీ స్వచ్ఛత ర్యాలీ-పరిశుభ్రత ప్రతిజ్ఞ





కామేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :
ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించి జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను నెరవేర్చాలని ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, ఏపీఎం కట్టా సురేంద్రబాబు,ఎపివో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, జర్పల రామారావు, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయితీ కార్యదర్శులు పెంట్ర అనిల్‌కుమార్, హట్కర్ పార్వతిలు పిలుపునిచ్చారు.స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బాపూజీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కామేపల్లి,ఆర్యేపురంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు.సంపూర్ణ స్వచ్ఛతను కోరుతూ బ్యానర్లను చేతబట్టి పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.స్వామి వివేకానంద విగ్రహం ఎదుట అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వైద్య, పంచాయితీ, సెర్ప్, మండల ప్రజా పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,మిషన్ భగీరథ సిబ్బంది, స్వచ్ఛ దూత్‌లు, ఆశా కార్యకర్తలు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు.చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చి శుభ్రపరిచారు.అనంతరం కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో గంటసేపు శ్రమదానం నిర్వహించారు.పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదలను, చెత్త,చెదారాన్ని శ్రమదానంతో తొలగించి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... స్వచ్ఛ గ్రామంగా,మండలంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలవాలని కోరారు.సంపూర్ణ స్వచ్ఛతను సాధించి బాపూజీ కన్న కలలను సాకారం చేయాలని కోరారు.స్వచ్ఛతను సాధించడమే గాంధీజీకి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, మండల పరిషత్ ఇన్‌ఛార్జ్ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, ఐల వెంకటసత్యనారాయణచారి, సీసీలు నలగాటి వీరయ్య, పెరుగు మల్లయ్య, గ్రామ పెద్దలు అజ్మీర రాజునాయక్, భూక్యా శ్రీనునాయక్, దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, భాగం రామారావు, ప్రముఖ సామాజికవేత్త, స్వచ్ఛదూత్, స్వచ్ఛగ్రహి చిలుముల రమేష్, వార్డు సభ్యులు కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, గండమాల చంద్రరావు, ఎఫ్ఏ అజ్మీర రమేష్ నాయక్, ఎంబి లైన్‌మెన్ కనికరపు సంపత్, టీఏ భాస్కర్, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, నారపాక శ్రీను, గ్రామ దీపిక ఎస్.ఇందిర, పంచాయితీ సిబ్బంది పెరగు శ్రీను, అజ్మీర రమేష్ నాయక్, శీలపాక శేషయ్య, నవీన్,కన్నెబోయిన హనుమంతరావు,అజ్మీర భక్తియా,వర్ల ఇసాక్, మేకల రామారావు, జరుపల దశరథ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మోటార్ సైకిల్ ఢీ: రైతుకు తీవ్ర గాయాలు

కామేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):



మోటార్ సైకిల్ ఢీకొని రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాసురోడ్డు వద్ద ఆదివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కధనం మేరకు ఇలా ఉన్నాయి.కొత్తలింగాలకు చెందిన రైతు కమటం వీరయ్య పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళ్లుతుండగా గార్ల మండలం బంగ్లా తండాకు చెందిన క్రాంతి కుమార్ వెనుక నుంచి వచ్చి మోటార్ సైకిల్‌తో ఢీకొన్నాడు.దీంతో వీరయ్య తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన అతనికి 108 ఇఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ పోతనబోయిన సుధాకర్‌రావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు.

### తగాదాలో వ్యక్తిపై కేసు నమోదు

కారేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :
పొలాల సరిహద్దులకు సంబంధించి తగాదాల్లో ఆదివారం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. మండల పరిధిలోని గేటురేలకాలపల్లి గ్రామానికి చెందిన బానోతు రవి, నాగేశ్వరరావు పక్క పక్కన చేను కలిగి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో పక్క చేనులో ఉన్న బానోతు రవి తమ మిరప మొక్కలు ధ్వంసం చేశారనే నెపంతో రవిపై బానోతు నాగేశ్వరరావు దాడి చేశారు. బానోతు రవి ఫిర్యాదు మేరకు నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### మండాలపాడు బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - నుజ్జునుజ్జయిన లారీ క్యాబిన్లు...



పెనుబల్లి, అక్టోబర్ 01, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని జాతీయ రహదారిపై మండాలపాడు బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జిపై ఎదురెదురుగా వస్తున్న ఒక లారీ, ఒక ట్యాంకర్ ఢీ కొనడంతో రెండు లారీల క్యాబిన్లు నుజ్జు నుజ్జు కాగా లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. స్థానికులు క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన లారీ డ్రైవర్‌ను బయటికి తీయటానికి ముమ్మర ప్రయత్నాలు చేసి, గ్యాస్ కట్టర్లతో బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంలో ట్యాంకర్ మండాలపాడు బ్రిడ్జి మీద అడ్డంగా పడటంతో జాతీయ రహదారిపై ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్దరించారు.

### గులాబి జెండాయే అందరికి అండ

ఇల్లందు రూరల్, అక్టోబర్01, (ప్రభాత వార్త)



గులాబి జెండాయే అందరికి అండ అని ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ అన్నారు. కాంగ్రెస్, ఎన్డి పార్టీ నుంచి 166 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లో చేరిన వారికి ఆదివారం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇల్లందు మండల బోయితండా గ్రామశాఖ అధ్యక్షుడు బానోతు శంకర్, మండల కమిటీ సభ్యులు బానోతు బీమ్‌సాగర్, అజ్మీర రమేష్, గంగావత్ మంచ వారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గం పరిధిలోని ఇల్లందు మండలం, బోయి తండా ఉప సర్పంచ్, తుంటబాలు తండా, సర్వే తండా, లక్ష్మీనారాయణ తండాకు చెందిన పలు కుటుంబాల వారు బిఆర్ఎస్‌లో చేరారు.

## క్లాత్ బ్యాగుల పంపిణీ



కామేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :
ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం నిర్వహించారు.అనంతరం క్లాత్ బ్యాగులను సర్పంచ్ లూసీ స్వచ్ఛందంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ టీ.చిదంబరరావు, వార్డు సభ్యులు కోల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, విలాస్‌రావు, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీ మల్లెల సర్పంచ్ మృతి

### నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి తుమ్మల



సత్తుపల్లి, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):
సీనియర్ రాజకీయ నాయకులు,25 సంవత్సరాల సుధీర్ఘకాలం పాటు సర్పంచ్‌గా పనిచేసి ఎంతో మంది ప్రజలకు సేవలందించిన కేజి మల్లేల సర్పంచ్ పోట్రు అనంతరామయ్య (75) ఆదివారం మృతి చెందారు. వేంసూరు మండలం, కొండెగట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన అనంత రామయ్య మృతి సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి, కాంగ్రెస్ ప్రముఖులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళ్ళ అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సర్పంచ్ మృతి పట్ల మండలంలోని కాంగ్రెస్, సీపీఐ, సీపిఎం పార్టీలకు చెందిన నాయకులు, మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ఆయన స్వగృహానికి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, తెలుగు మహిళా నాయకురాలు విజయలక్ష్మీ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పెద్దమ్మ గుడి షాపింగ్ కాంప్లెక్స్‌లో తొమ్మిది షాపులకు వేలం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 01, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని కేశవపురం, జగన్నాధపురంలోని పెద్దమ్మ గుడిలో ఈనెల 3న మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని 9 షాపులకు మూడు సంవత్సరాల కాలపరిమితికి షీల్డ్ టెండర్ నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణా కారి రజిని కుమారి తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల వరకు రూ. 200 చెల్లించి దేవస్థాన కార్యాలయంలో షెడ్యూల్ పొంద వచ్చునని తెలిపారు. షాపు ఒక్కంటికి రూ.50 వేల ధరావత్ నగదు కాని, డిడికాని జత పరిచి టెండర్ వేసి బహిరంగ వేలంలో పాల్గొన వచ్చునని తెలిపారు. షాపు నెంబర్లు 1,2,3,7, 9,10, 11, 12లకు వేలం ఉంటుందని తెలిపారు.

**4న ఎసి ఫంక్షన్ హాల్లు ప్రారంభం**

దేవస్థానంలో నిర్మించిన రెండు ఫంక్షన్ హాళ్లను ఈ నెల 4న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దంపతులు ప్రారంభిస్తారని తెలిపారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్య లో హాజరయ్యారని రజిని కుమారి తెలిపారు. మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడిందని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో శ్రమదానం

పినపాక, అక్టోబర్ 01, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరుల ఆదేశాలతో స్వచ్ఛత హి సేవ వృక్షోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరావు, స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉన్న మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్మికులు పంచాయతీల్లో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించి స్వచ్ఛత హి సేవలో భాగంగా శ్రమదానం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించిన అధికారులు

పినపాక, అక్టోబర్ 01, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామ పంచాయతీలో గల విద్యుత్ సమస్యలను అధికారులు పరిష్కరించారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలు గురించి స్థానిక సర్పంచ్ తోలం కళ్యాణి స్థానిక విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపట్టారు. వైర్లు కిందకు వేలాడి రైతులకు ఇబ్బందిగా ఉండడంతో వాటి మధ్య విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేశారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించిన అధికారులకు సర్పంచ్ కల్యాణి కతృజ్ఞతలు తెలిపారు.




# ఐటీసీ లిమిటెడ్ కృషిని అభినందించిన రేగా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*
ఐటీసీ లిమిటెడ్ బూర్గంపహాడ్ మండల కోయగూడెం గ్రామంలో మౌలిక సదుపాయాల అప్పగింత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఐటీసీ యొక్క సోషల్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రోగ్రాం, మిషన్ సునెహ్రాకల్ (ఎంఎస్‌కె), నాణ్యమైన విద్యను మెరుగుపరచడంపై దృష్టి సారించి, దశాబ్దాలుగా పాఠశాలలు, అంగన్‌వాడీలు కేంద్రాలలో పిల్లలు – స్నేహ పూర్వక మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ఉద్దేశ్యపూర్వకంగా పెట్టుబడి పెట్టింది. కోయగూడెం గ్రామంలో ఐటీసీ లిమిటెడ్ ద్వారా నిర్మించిన తరగతి గదిని స్టోర్‌రూమ్, బేబీ టాయిలెట్, వాష్ స్టేషన్, కాంపౌండ్ వాల్ అన్ని సదుపాయాలతో కూడిన అంగన్‌వాడీ భవనాన్ని పిల్లలు ప్రయోజనం కోసం గ్రామస్తులకు అధికారికంగా అప్పగించారు.



పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు భవనాన్ని ప్రారంభించి, విద్య నాణ్యత పెంపు కోసం ఈ ప్రాంతంలోని పాఠశాల, అంగన్‌వాడీ మౌళిక సదుపాయాలను మెరుగుపరవడంలో ఐటీసీ లిమిటెడ్ కృషిని అభినందించారు. ఇంకా చెత్త రహిత భారతదేశం సాధనే లక్ష్యంగా కోయగూడెం, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, రామచంద్రాపురం, సారపాక గ్రామపంచాయలలో స్వచ్ఛతా హీ సేవా బ్యానర్‌పై స్వచ్ఛతా ప్రతిజ్ఞ, స్వచ్ఛతా ర్యాలీ, సామూహిక శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బి.శ్రీనివాస్, ఎంపీడీవో వివేక్‌నాయక్, ఐటీసీ పీఎస్‌పీడీ డీజీఎం హెచ్‌ఆర్ శ్యామ్‌కిరణ్, ప్రోగ్రాం మేనేజర్ ఆర్.జయప్రకాష్, జీపీ ఈవో మహేష్, కోయగూడెం సర్పంచ్ రామలక్ష్మి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ కే.పుల్లారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ గాధరాసు, రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వాలంటీర్స్ పీసీవోలు, ప్రాంతం, మైరామా, ఎస్ఎస్‌జీఎస్ ఎన్‌జీవోస్ సిబ్బంది, 250 మందికి పైగా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత : డా.తెల్లం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకు చెందిన అన్నం చక్రధర్ ఇటీవల అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికు ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.31వేల చెక్కును భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు అందజేశారు. వెంకట్రావు వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవాబ్, మల్లెల లోకేష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించిన రేగా

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు గ్రామంలో సుమారు రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల వివరాలను పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మేము సైతం బాబు కోసం దీక్ష

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం ఐటీసీ, టీఎన్‌టీ యూసీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు గత 20 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. అందులో భాగంగా 100పైగా మహిళలతో మేము సైతం బాబు కోసం దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అని, జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ, టీఎన్‌టీయూసీ చైర్మన్ గల్లా నాగభూషయ్య, అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, బూర్గంపహాడ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్ళూరి జగదీశ్వరరావు, నెట్టెం భాస్కరరావు, కాకర్ల సత్యనారాయణ, కర్రి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

*చర్ల, ప్రభాతవార్త :*
చర్ల మండలం కుదునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా డా.తెల్లం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో అయినవోలు జగదీష్, సిద్ది మల్లికార్జునరావు, చల్లా లక్ష్మీనారాయణ, పొగల శ్రీనివాస్, నిట్ట ఇజ్రాయిల్, వనపర్తి శ్రీనివాసరావు, కొక్కెర వంశీ, ఎడారి వెంకన్న, వనపర్తి నాగేశ్వరరావు, ఆర్.కొత్తగూడెం గ్రామం నుండి బీఎస్పీ పార్టీ మండల



కో.ఆర్డినేట్‌గా పనిచేసే కెవ గణేష్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఐనవోలు పవన్, ఎంపీపీ గీద కోదండరామయ్య, భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు నవాబు, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, ఎస్టీ అజీజ్, గొర్ల రాజబాబు, గూడపాటి సతీష్, ఏసుటి జనార్ధన్, తుర్రం రవి, సత్యనారాయణరాజు, సిద్ది సంతోష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు కలెక్టరేట్‌లో ఘనసన్మానం



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*
భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వయో వృద్ధులు, స్త్రీ శిశు సంక్షేమ, జిల్లా అధికారిణి వేల్పుల విజేత, సబ్ కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఆదివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించు కుని ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, ఎస్.ఎల్, తాయార మ్మలను ఘనంగా శాలువాలతో, బొకేలతో సన్మానించారు. సన్మానంలో జిల్లా నలుమూలల నుండి ఎక్కువ సంఖ్యలో పెన్షనర్లు, వయోవృద్ధులు, హాజరయ్యారు. భద్రాచలం డివిజన్ ఆల్‌పెన్షనర్స్ నాయకుడు కెఎస్ఎల్‌వి ప్రసాద్, డీ.కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, రాజబాబు, టీ.శివప్రసాద్, సుబ్బయ్యచౌదరి, అక్కయ్య, వీ.రాంబాబు, బి.రాజు, నాళం సత్యనారాయణ, బెల్లంకొండ హనుమంతరావు, ఎం.వీ.ఎస్. ఎస్.నారాయణ, ఆర్టీసీ పెన్షనర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వృద్ధులకు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో 80 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఓటర్లను బూత్ లెవెల్ అధికారులు ఆదివారం పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలంలోని వివిధ బూత్ లెవెల్‌లో ఉన్న గ్రామాలలో వృద్ధులను బీఎల్‌వోలు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భవిష్యత్తులో వయో వృద్ధులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందరికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో 200ల మందికి అన్నదానం

*చర్ల, ప్రభాతవార్త :*
మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారంతపు ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200ల మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. అనూష, సందీప్ (కవలలు)ల జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు ఆడెపు నర్సింహారావు, ఇందిర దంపతులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చైర్మన్ లయన్ నీలి ప్రకాష్, ఆడెపు ముత్యాలరావు, సొల్లంగి నాగేశ్వరరావు, దొడ్డ ప్రభుదాస్, కొమారి శ్రీను, భద్రం, వరికల శ్రీను, గొమ్ముగూడెం చారి, కనుకు వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభించిన రేగా

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీలో తాగునీటి సరఫరాను మెరుగు పరిచేదుకు ఐటీసీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.50లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న త్రాగునీటి పైపులైన్ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులతో కలిసి పనులు ప్రారంభించారు.

# రైలు పోయిన తర్వాత ప్లాట్‌పాం పైకి వచ్చిన భూపాల్‌నాయక్

## వలసల పాలమూరు నుండి డోర్నకల్‌కు

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

డోర్నకల్ సీటు తనకే వస్తుందని కిసాన్ పరివార్ అదినేత భూపాల్ నాయక్ ఎంతో అశతో ఉండటమేగాక అమేరకు కాంగ్రెస్‌ఇన్‌చార్జి ఠాక్రేను అట్లనే పిసిసిఅద్యక్షుడు రేవంత్‌రెడ్డిల ను కలిసి వారికి బుకెలను ఇవ్వడంతోపాటు ఈసారి డోర్నకల్ టికెట్ నాకే కెటాయించాలని కోరారు. కాని ట్రెయన్ పోయిన తర్వాత ప్లాట్‌పాం వద్దకు వచ్చినట్లుగానే ఉందనే అబిప్రాయంను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎవ్వరు ఈ భూపాల్ నాయక్ మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాలోని రేవంత్‌రెడ్డి నియోజకవర్గంకు చెందిన భూపాల్ నాయక్ ఈ జులై నెలలో మానుకోటలో పిఎస్‌అర్ పంక్షన్‌హాలులో ఒక సభ ఏర్పాటు చేసి అందులో కొందరు విద్యార్ధులకు ఉచిత బస్సుపాసులు ఇచ్చాడు. అ సందర్బంగా తాను ప్రజలకు సేవచెయ్యడం కోసం వచ్చానని తనకు కొరవి మండలంలోని కందికొండ వద్ద 60 ఎకరాల వ్యవసాయక్షేత్రం ఉందని చెప్పేవరకు ఈప్రాంత ప్రజలకు తెలియదు,ముందు ప్రజాసేవ అన్నాడు అప్పుడు రాజకీయాలపై మక్కువ లేదనుకున్నారు. కానితాను డోర్నకల్ నుండి కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటి చేస్తానని రెండునెలల క్రితం వచ్చిప్రకటించడంతో నియోజకవర్గ ప్రజలు అశ్చర్యంవ్యక్తం చెయ్యడమేగాక ఇప్పటివరకు ఈనియోకవర్గం కోసం ఏమి చేశారు నియోజవర్గంకు కొత్త ఇప్పటికే ఇద్దరు పోటి




పడుతున్నారు. అర్దికంగా కార్యకర్తలకోసం పార్టీకోసం ఖర్చుచేశారు అదిష్టానం వారిని కాదని కొత్తగా ప్రజలకు గతంలో పరిచయంలేని మీకు ఎలా టికెట్ ఇస్తారు.అనే సదేంహాలను కూడా ప్రజలు వ్యక్తంచేస్తున్నారు.వలసల పాలమూరులోనే రాజకీయాలు చెయ్యవచ్చుగదా? డోర్నకల్‌నే ఎందకు ఎంచుకున్నట్లు,ప్రజలకు సేవచెయ్యాలి అనే దృక్పదం ఉంటే సేవచెయ్యవచ్చు ఇప్పటివరకు ఏఏ జిల్లాలో ప్రజలకోసం ఏఏకార్యక్రమాలు చేశారు అనే విషయాలను కూడా ప్రజలకు చెబితే మంచింది. రాజకీయాలతో సంబందం లేకుండా కూడా అనేక స్వచ్చంద సంస్థలుపనిచేస్తూ ప్రజల మన్నలు పొందుతున్నారు. డోర్నకల్‌పై ప్రేమ ఉంటే ఈనియోజకవర్గ ప్రజలను అర్థికంగా అభివృద్ధిచెయ్యడం కోసం ఇప్పటికే వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండే.కాని కేవలం రెండు నెలలక్రితం ప్రత్యక్షమై తాను ఈ నియోజకవర్గ అబివృద్దికి పాటుపడటం కోసమే ఈ డోర్నకల్ వచ్చానని అన్ని విదాలుగా వెనకబడి పోయిందని అందుకే వచ్చానని చెబుతున్న మీకు వలసల పాలమూరు మాటేఏమిటి? డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి రామచంద్రునాయక్ లేదా నెహ్రూనాయక్ ఇద్దరిలో ఎవ్వరికో ఒకరికి వస్తే మీరు కాంగ్రెస్ అభ్యర్ధికి ప్రచారం చేస్తారా? లేదంటే స్వతంత్ర అభ్యర్ధిగా పోటిలో ఉంటారా అనే దానిపై కూడా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సేవచెయ్యాలి అని ఉంటే ఎప్పుడో రావాల్సి ఉండే 60రోజుల క్రితం వచ్చి రంగంలో ఉంటానంటే ఎలా? చాలా మంది నేతలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారు. వారు అందరు ప్రజాక్షేత్రంలో ఉన్నవారే అందుకే గెలుపు గుర్రాలను గుర్తించి వారే అహ్వానిస్తున్నారు కొందరు కాంగ్రెస్‌నే ఎంచుకుని అపార్టీలకు రాజీనామా చేసి చేరుతున్నారు. బౌన్సర్లతో వినూత్నంగా ప్రచారంలో ఉన్నప్పటికి కాంగ్రెస్ అదిష్టానం భూపాల్‌నాయక్‌కు అవకాశం ఇవ్వక పోవచ్చుననే అబిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

# అహింసతోనే స్వాతంత్ర్యం సిద్దించింది

-ప్రపంచ అహింసావాది మహాత్మగాంధీ

-నేడు గాంధీజయంతి

మహబూబాబాద్, అక్టోబర్01, ప్రభాతవార్త

అహింస మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహనీయుడు మహాత్మగాంధీ. గాంధీజీ 1869అక్టోబర్2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించారు. ఇతని పూర్తి పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. తండ్రి కరమ్‌చంద్‌గాంధీ, తల్లి పుత్లీబాయి. రాజ్‌కోట్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశాడు. గాంధీ చిన్నతనంలో చూసిన సత్యహరిశ్చంద్ర, శ్రవణ కుమారుడు నాటకాలు అతనిపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. భవనగర్‌లో ఉన్నత విద్యను అభ్యసించి బారిష్టరు చదవడానికి ఇంగ్లాండ్ వెళ్లాడు. తిరిగి వచ్చిన తర్వాత బొంబాయిలో న్యాయవాద వృత్తి చెపట్టాడు. వృత్తిలో భాగంగా దక్షిణాఫ్రికా వెళ్తున్న క్రమంలో ఆంగ్లేయులు నల్లజాతీయుడనే ద్వేషంతో అవమానించి రైలు నుండి దింపివేశారు. వారు చేసిన అవమానాన్ని భరించలేక నల్లజాతీయులందరిని కూడగట్టి సత్యగ్రహం చేసి అక్కడి ప్రజలలో రాజకీ, సామాజిక స్పృహ కలించాడు. స్వదేశానికి తిరిగి వచ్చాక భారతదేశ పరిస్థితులను గమనించి స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా ఆనాటి ప్రముఖులు గోఖలే, తిలక్ తదితరు లతో కలసి ఉద్యమాన్ని ప్రారంభించాడు. అందులో ముఖ్యంగా సహాయ నిరాకరణ, విదేశి వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించి అనేకసార్లు జైలుకు వెళ్లారు. అతనికి చిన్నతనంలోనే కస్తూరిబాయితో వివాహం జరుగగా ఆమె కూడా అతని ఉద్యమాలకు తొడుగా నిలిచింది. గాంధీజికి భార్యవియోగం జరిగినప్పటికి స్వాతంత్రోద్యమాన్ని విడువలేదు. దేశ స్వాతంత్ర్యం కోసమే తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు మహాత్మగాంధీ. గాంధీజీ నడిపిన అహింస పోరాటం ఫలితంగానే 1947ఆగస్టు15న దేశానికి స్వాతంత్ర్యం సిద్దించింది. దేశ స్వాతంత్ర్యం కోసం ఆహర్నిశలు కృషిచేసిన గాంధిజీ ప్రార్ధనా మందిరంలో ఉన్న సమయంలో 1948జనవరి 30 నాధూరాం గాడ్సె గాంధిజిని కాల్చి చంపాడు. ఆనాడు ఆయన స్థాపించిన సబర్మతి ఆశ్రమం, వార్ధా ఆశ్రమం ఆయన ఆశయాలకు ప్రతిరూపాలుగా నిలిచాయి. జీవన విధానంలో సత్యం, అహింస, శాంతి ఉత్తమ మార్గాలని ధృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడు గాంధీజీ. జాతిపితగా, మహాత్ముడిగా భారతీయుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారు. అదే విధంగా ప్రపంచ మేధావుల్లో గాంధీజీ ముందువరుసలో ఉంటారు. గాంధీజీ జన్మదినం సందర్భంగా నేడు దేశమంతటా పండుగ వాతావరణంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించుకుంటారు.



# కాంగ్రేస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నాగమణి

గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా సీతంపేట గ్రామానికి చెందిన ఎంపిటిసి గుండెబోయిన నాగమణిని నియమిస్తు పార్టీ జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి పత్రాన్ని జారి చేశారు. ఎంపిటిసి నాగమణి మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి, జిల్లా నాయకులు మురళినాయక్, డాక్టర్ రామచంద్రానాయక్, పిసిసి సీనియర్ ఉపాద్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, వేంనరేందర్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాంరెడ్డి గోపాలరెడ్డి, మండల నాయకులు సూరపురెడ్డి వెంకట్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణ, జాస్తిసాగర్‌బాబు, గార్ల, బయ్యారం మండల అద్యక్షులు, సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా, నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి తొడ్పటమే కాక రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ తరుపున నిలబడే అభ్యర్థుల గెలుపుకు సమన్వయంతో కృషి చేస్తామని, రాష్ట్రంలో పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేతనాలు ఖాతాలోకి జమ అయ్యేదాకా సమ్మె ఆగదు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్01, ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్8ప్రకారం పెంచిన వేతనాలు వారి బ్యాంక్ ఖాతాలోకి జమ అయ్యేవరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సిఎం కేసీఆర్ కార్మికులకు రూ.2వేలు పెంచుతున్నట్లు అసెంబ్లీసాక్షిగా హామి ఇచ్చారని పెంచిన వేతనాలు ఇప్పటివరకు అందలేదని విమర్శించారు. కొత్తమెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెను కొనసాగిస్తాం..

మరిపెడ, అక్టోబర్01, ప్రభాతవార్త

అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ జీవో ప్రకటించేంతవరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బెస్త సంపూర్ణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. పిఆర్సి ఇస్తామని ప్రతినిధి బృందంతో మంత్రులు చర్చలు జరుపుతున్నార న్నారు. ఈ విషయంపై మంత్రులు ప్రకటన చేయకముందే వీడియాలో వార్తలోస్తున్నాయని అది నిజం కాదని స్పష్టం చేశారు. స్పష్టమైన ప్రకటన వచ్చేంత వరకు యదావిదిగా సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు హెల్త్‌డిపార్ట్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్‌జాదవ్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి.పుష్ప, కుమ్మరికుంట్ల జ్యోతి, రామలక్క, రమాదేవి, మంగమ్మ, స్వరూప, స్వర్ణ, కనకమ్మ పాల్గొన్నారు.




# దళిత బాంధవుడు కేసీఆర్‌కు క్షీరాభిషేకం




బోనకల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త

సత్తుపల్లి బహిరంగ సభలో జిల్లా పరిషత్ చైర్మన్, నియోజకవర్గ లింగాల కమల్‌రాజు అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో మంత్రి కేటిఆర్ బోనకల్ మండలాన్ని దళితబంధు పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో మధిర నియోజకర్గ బిఆర్ఎస్ అభ్యర్ధి లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించి దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రికి, నియోజకవర్గ అభ్యర్ధి లింగాల కమలరాజు, దళిత బంధు మండల కన్వీనర్ గద్దల వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యంగల కనకయ్యలు మండల దళిత నాయకత్వం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ చిత్ర పటానికి దళితులు పాలాభిషేకం



సత్తుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని వర్తింప జేస్తానని సత్తుపల్లి బహిరంగ సభలో ఐటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఈ మేరకు మంత్రి ప్రకటన అనంతరమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందే విధంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో మంజూరు చేసింనదుకు గాను నియోజకవర్గ వ్యాప్తంగా సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని పలు గ్రామాలలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి ఆదివారం పండుగ వాతావరణం జరుపుకున్నారు. మండలంలోని సధాశివునిపాలెంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, దళితులు మరియు కిష్టారం గ్రామంలో ఎంపిటీసి పాలకుర్తి సునిత రాజు ఆధ్వర్యంలోని దళితులు, యాతాల కుంట , తుంబూరు, రేజర్ల, కాకర్లపల్లి, గంగారం, పాకలగూడెం తదితర గ్రామాలలో దళితులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రల చిత్ర పటాలకు పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ హయాంలో తండాలకు మహర్ధశ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్01, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ సిఎం కేసీఆర్ హయాంలో తండాలకు మహర్ధశ పట్టిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డిగూడెం గ్రామంలో రూ.90లక్షల నిధులతో గడ్డిగూడెం నుండి దుబ్బతండా కంబాలపల్లి మీదుగా బి.టి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ నేతృత్వంలో తండాలలో కూడా బి.టి రోడ్లు ఏర్పడ్డాయని గత పాలకుల హయాంలో కచ్చ రోడ్లు ఉండేవని ఇప్పుడు అవి తారురోడ్లుగా మారిపోయాయన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.




# డాక్టరేట్లకు సన్మానం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:** ఎన్ని కష్టాలు ఉన్నా, ఒడిదుడుకులు ఎదురైనా అనేక డిగ్రీలు సాధించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన డాక్టరేట్స్ అభినందన సభలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తున్న పగిడి కత్తుల విజయ్కుమార్, కొత్తగూడెం రామచంద్ర కాలేజీ కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఉన్న వెంకటేలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్, విశ్రాంత అధ్యాపకులు రాజీవ్, జేబీ శౌరి, మహ్మద్ ముస్తఫా, ఎస్కే నబీ సాహెబ్, సింగర్ వెంకటముత్యం, భిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన వాల్వ్ ఆపరేటర్కు సన్మానం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ కార్పోరేట్ సివిల్ డిపార్ట్మెంట్కు బదిలీ అయిన వెళ్తున్న కట్ల శ్రీనివాస్ను రుద్రంపూర్ షిల్టర్బెడ్ వద్ద ఘనంగా సన్మానించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. శ్రీనివాస్కి అన్ని మంచి జరగాలని, ఇక్కడ లాగానే అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. గుబ్బల భాస్కర్, నిమ్మల రాజు, వెజ్జాల శ్రీనివాస్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, లెనిన్ బాబు, శ్రీపాల్ రెడ్డి, మంగ రమేష్, అమర్లాల్, బండారి కొమరయ్య, దశరథ్, కొవ్వూరి రాజేశ్వరరావు, భాను కమల్, సందెబోయిన శ్రీనివాస్, శివరాం, మోహన్రావు, జల్లి కిరణ్, విజయ్, నాగేంద్ర, ఇల్లెందుల శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవాలో బ్యాంకర్లు

**కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



జిల్లాలో ఉన్న వివిధ బ్యాంకులు ఆదివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. ఎస్బీఐ, ఐవోబీ, యూబీఐ, ఏపీజీవీబీ బ్యాంకుల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ రవికుమార్, లక్ష్మీదేవిపల్లి మేనేజర్ శ్రీకాంత్, స్టేట్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవోనంబర్ 3ను పునరుద్ధరించాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలో, మన్యంలో గిరిజనులకు వందశాతం ఉద్యోగాలు కల్పించే జీవో నంబర్3ని పునరుద్ధరించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది బానోత్ రమేష్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వందశాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే నియామకాలు చేపట్టాలని, జీవోనంబర్3ని పునరుద్ధరించి గిరిజనుల ప్రయోజనాలను కాపాడాలని, భారత రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్లు పెసా చట్టాలు వందశాతం గిరిజన ప్రయోజనాలు కాపాడాలని చెప్తుంటే ఏజెన్సీలో సర్వ హక్కుల గిరిజనులకు ఉంటాయని చెప్తున్నాం సుప్రీంకోర్టు జీవోనంబర్3ని పునః సమీక్షించాలని అనడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని అన్నారు. ఈ సమావేశంలో నాయక్ ప్రసాద్, రమేష్ నాయక్, రవి, బీమా, సక్రు తదితరులు పాల్గొన్నారు.



## బిఎంఎస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వరయంలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేశారు. సెప్టెంబర్ 30న ఆటో ప్రమాదంలో చేయి విరిగి కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శేషగిరినగర్కు చెందిన ఆటో డ్రైవర్ రవి, అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రుద్రంపూర్కు చెందిన కిరణ్, మరో ప్రమాదంలో ఆటో బోల్తా పడిన ఘటనలో ఇబ్బంది పడుతున్న మాలిక్ కుటుంబానికి సిఎన్జీ ఆటో డ్రైవర్స్ తరుపున వారికి నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బండారి వేణు మాట్లాడుతూ తెలంగాణలో 1000కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యం సరిగా లేని మరియు ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని డ్రైవర్లను, అర్హులైన డ్రైవర్లకు డబుల్ బెడ్రూం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ముత్యాలంపాడు క్రాస్రోడ్డు కోయగూడెం, బి.అంజి, వాసు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## సంగెంగట్టుకు రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వనమాకు అభినందనలు

**పాల్వంచ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



పాల్వంచ మండలం సంగెం పంచాయతీ పరిధిలోని సంగెం గట్టు గ్రామానికి 20 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వనమాకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండల పరిధిలోని సంగెం, సంగెంగట్టు గ్రామాల్లో కొత్వాల ఆదివారం పర్యటించారు. సంగెం గ్రామం నుంచి సంగెం గట్ట గ్రామానికి నేటి వరకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో స్పందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు రోడ్డు మంజూరు చేయించారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 4న వనమాచే రోడ్డు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వనమా పాలన సాగిస్తున్నారని అన్నారు. పెద్దమ్మ గుడి డైరెక్టర్ బిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు ఎస్విఆర్కె ఆచార్యులు, మాజీ ఎంపిటిసి పోలేబోయిన వీరాజు, సర్పంచ్ మగ్బుల్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పెద్దమ్మ గుడి డైరెక్టర్ కాటారపు లక్ష్మీ నారాయణ, రామారావు, బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటి పథకాలపై విస్తృత ప్రచారం

### టీపిసిసి జనరల్ సెక్రటరి ఎడవల్లి కృష్ణ

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా చేపట్టి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని పాల్వంచ మండలంలోని ఉల్వనూరులో టిపిసిసి జనరల్ సెక్రటరి ఎడవల్లి కృష్ణ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యడవల్లి కృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకు కెసిఆర్కు, కెటిఆర్కు గుర్తుకు రాని భద్రాచలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేయడానికి మరోసారి తండ్రి కొడుకులు ఊర్లమీద పడ్డారని, అమలు చేయని హామీలన్నీ ఇచ్చి ప్రజలను వంచించడానికి వస్తారని ఈ సారి ప్రజలు మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కుటుంబం అని అలాటి కుటుంబానికి సోనియా గాంధీ తల్లి అని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడం కోసం కనీసం ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రోజు నుండే అమలు చేస్తాందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ ఓబిసి అధ్యక్షులు చారి, గుండా శ్రీనివాసరావు, బర్ల లక్ష్మణ్రావు, ఉప సర్పంచ్ వెంకన్న, బి.సాంబయ్య, ఇసోబు, అమృతరావు, బాబు,మురళి పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్లో పాల్గొన్న

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి.రంగాకిరణ్

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

బిజెపి, నరేంద్ర మోడి పిలుపు మేరకు స్వచ్ఛ భారత్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి.రంగా కిరణ్ స్వచ్ఛభారత్లో పాల్గొన్నారు. బిజెపి కార్యాలయం, లక్ష్మీదేవిపల్లి మెయిన్ రోడ్డును ఊడ్చి, చెత్తను ఎత్తి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాళ్లసోమసుందర్, జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేందర్ వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు, మాజీ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మురళీ, లక్ష్మీదేవిపల్లి మండలాధ్యక్షులు పైడిపాటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి ఎమ్మెల్యే వనమా సంతాపం

*కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సంతాపం తెలిపారు. విధినిర్వహణలో శ్రీదేవి మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆదివారం మేదరబస్తీ మురళీకృష్ణ రైస్‌మిల్ వెనుక ఉన్న ఆమె నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పూర్ణ, కేకే శ్రీను, మల్లెల ఉషారాణి, కూరపాటి సుధాకర్, వెంకట్ యాదవ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ శ్రీదేవి మృతి బాధాకరం

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



విధుల్లో అంకితభావంతో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతి బాధాకరమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం భద్రాచలంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా బందోబస్తుకు వెళ్లి ప్రమాదశాత్తు స్లుయిస్ కాలువలో పడి మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతదేహాన్ని ఆదివారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. పార్టీలకు, తన పరబేదం లేకుండా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి విధులు నిర్వర్తించే వారని అన్నారు. ప్రమాదశాత్తు ఆమె మృతి చెందడం పోలీసే శాఖకు, మరీ ముఖ్యంగా జిల్లా మహిళా పోలీస్ ఉద్యోగులకు తీరని లోటని అన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించడంతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది

### - అన్నం పరబ్రహ్మాస్వరూపం : యెర్రా కామేష్

*కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం లోనే దైవత్వం ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, తాళ్లూరి తిరున హరిబాబులు అన్నారు. స్థానిక మధురబస్తీలోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కులమతాలకు అతీతంగా జిల్లాలో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాలు సమైక్యతకు, సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా నిలిచాయని అన్నారు. ఆకలిఓ ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడంలోనే దైవత్వం ఉందని గుర్తు చేశారు. ప్రతీ మత గ్రంథంలోనూ అంతర్లీనంగా ఇదే అంశం చెప్పబడి ఉందని అన్నారు. పేదవారికి ఆకలితో ఉన్న వారికి రోగులకు సహాయం చేస్తే దైవ సేవ చేసినట్లేనని అన్నారు. అందుకే అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపం అని కూడా అంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగేష్, నాత కుమారస్వామి, ఈశ్వర్, ఆర్వా విజయ్, నాగేందర్‌లు పాల్గొన్నారు.



## రెండో రోజుకు చేరిన ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ శాంతియుత సమ్మె

### - పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

*కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న శాంతియుత సమ్మె 2వ రోజుకు చేరుకుంది. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న 32 మంతి ప్రాజెక్టు మేనేజర్లు, 1619 మంది మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. భద్రాద్రి జిల్లా ఈ పంచాయతీ టెక్నికల్ టీం ఐడీవోసీ కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద శాంతియుత సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కలినపంచాలని, ఈ పంచాయతీ 1619 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మా ఉద్యోగులందరికీ ఆరోగ్యబీమా కల్పించి తమ యొక్క ఆరోగ్య భద్రతను కల్పించాలని, మా ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కలినపంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేఉజర్ ఎం.విక్రం, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పట్టణ, మండల మైనార్టీ అధ్యక్షులు ఎన్నిక

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ చేతుల మీదుగా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మైముద్‌ఖాన్ చేతుల మీదుగా పట్టణ, మంల మైనార్టీ పదవులకు నియామక పత్రాలు అందించారు. బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లీం మైనార్టీ నాయకుల సమావేశంలో వారు పాల్గొని ఈ నియామక పత్రాలు అందించారు. పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ అక్బర్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడిగా మహ్మద్ ఫక్రుద్దీన్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ సెక్రటరీగా ఫైజుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఖాదర్‌ని నియమిస్తూ నియామక ప్కరతాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, జలీల్, చారీ, నాగేశ్వరరావు, మొద్దు శ్రీను పాల్గొన్నారు.




## రామచంద్ర కాలేజీలో స్వచ్ఛభారత్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*




మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని చెత్తా చెదారాన్ని తొలగించారు. మన గ్రామాన్ని, మన పంచాయతీలలో ఉన్న చెత్తా చెదారం తొలగించి పరిశుభ్రమైన స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా చెత్తను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, లెక్చరర్ రమేష్, ఏపీవో వీరన్న, సర్పంచ్‌లు తాటి పద్మ, కోరం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా శ్రమదానంలో పాల్గొన్న ఎంపీపీ

*చుంచుపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



నేడు అక్టోబర్ 1వ తేదీన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా దేశమంతా నిర్వహించిన మెగా శ్రమదాన కార్యక్రమంలో చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రటరీల నేతృత్వంలో మెగా శ్రమదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ బదావత్ శాంతి ఎన్‌కేనగర్, బాబూక్యాంప్, చుంచుపల్లి తండా, పెనగడప, 4 ఇంక్లైన్ పంచాయతీల్లో శ్రమదానం కార్యక్రమాల్లో పాల్గొని అక్కడ వారందరినీ ఉత్తేజపర్చారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భూమిక, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, హనుమంతు, అలేఖ్య రెడ్డి, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వీవోఏలు, ఐకేపీలు, పాలక మండలి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



వినాయక చవితి మొదలు నిమజ్జనం వరకు 11 రోజులు అత్యంత వైభవంగా ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు శ్రీనగర్‌కాలనీలోని ఏర్పాటు చేసిన మంటపంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భద్రాచలంలో నిమజ్జనం చేయించారు. నిమజ్జనం కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు, చిన్నారులు ఆటపాటలతో గణపయ్యను సాగనంపారు. ఈ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఆదివారం నాడు గణేష్ టెంపుల్‌లో, పెద్దమ్మతల్లి అమ్మవార్లను ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు దర్శించుకొని పూజలు చేశారు.

# వయోవృద్ధులు ఓటుహక్కు వినియోగించుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్లు

రాంబాబు, మధుసూధన్ రాజు

కొత్తగూడెం, అక్టోబర్ 1 - (ప్రభాతవార్త):




ఓటరుగా నమోదైన వయోవృద్ధులు ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, స్వీప్ నోడల్ అధికారి, డీఆర్డీవో మధుసూదన్ రాజు అన్నారు. ఆదివారం ఐడీవోసీ సమావేశంలో మందిరంలో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై వయోవృద్ధులతో సమావేశం నిర్వహించారు. ఓటుహక్కు వినియోగానికి వయోవృద్ధులకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. వీల్ చైర్లు, ర్యాంపులతో పాటు వేచియుండకుండా తక్షణమే ఓటుహక్కు వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. వీల్ చైర్లు, ర్యాంపులతో పాటు వేచియుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. మీతో పాటు మీ పిల్లలు, ఓటుహక్కు పొందిన మనుమలు, మనుమరాళ్లు కూడా ఓటు వేపించాలని అన్నారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఓటుహక్కు వినియోగించుకొని నూరుశాతం పోలింగ్ ప్రక్రియకు సహకరించాలని అన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రచించిన ఓటరు చైతన్య గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, డీడబ్ల్యూవో విజేత, దివ్యాంగుల నోడల్ అధికారి త్రినాథ్ బాబు, నోడల్ అధికారి స్వర్ణలత లెనీనా పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు

-దేశం చూపు తెలంగాణ వైపు

-సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఎనలేని అభివృద్ధి

-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మం దలం నకిరిపేట గ్రామపంచాయతీకి చెం దిన కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వ పాలన న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్

చర్ల, ప్రభాతవార్త :

తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్‌కుమార్ సూచించారు. ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణపురం ప్రాథమిక వైద్యశాలలో తన జవాన్లతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం మాట్లాడారు. మన పరిశుభ్రతనే మనల్ని కాపాడుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఎటువంటి అనారోగ్యా లు ఏర్పడకుండా ఉంటాయని ఆయన కోరారు. మన చుట్టూ ఉన్న చెత్తాచెదారం పేరుకుపో యినట్లయితే ఈగలు, దోమలు విజృంభించి అనేక జబ్బులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలకు కారణభూతాలవుతాయని ఆయన తెలిపారు. అక్టోబర్ రెండు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉన్నతాధికారులు ఆదేశాలను సారం అక్టోబర్ 1,2 తేదీలలో సత్యనారా యణపురం ప్రాథమిక వైద్యశాలతో పాటు జడ్పీహెచ్ఎస్ సత్యనారాయణపురం, గ్రామంలో సైతం ఎక్కడ అపరిశుభ్రం ఉండకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తమ అవసరాల అనుసరంగా వచ్చి మమ్మల్ని కలిసి మా సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ముందు ముందు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సెకండ్ కమాండెంట్ సునీల్, డిప్యూటీ కమాండెంట్ ఫ్యూస్స్, సంబుత్‌సింగ్, వైద్యులు హెచ్.బర్ల, బి.తోపో, సర్పంచ్ పుల్లయ్య, సత్యనారాయణ పురం పీహెచ్‌సీ వైద్యులు దివ్యనైనా, కార్యదర్శి హరిబాబుతో పాటు 125 మంది సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ జవాన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో స్వచ్ఛభారత్





కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:

కేంద్ర న్యాయశాఖ, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. రాళ్లను ఏరి పక్కన పెట్టారు. అందరూ కలిసి ఒక గంటసేపు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు జడ్జి ఎం.శ్యాంశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, న్యాయవాది మెండు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - (ప్రభాతవార్త):



హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రుల భద్రాచలం పర్యటన సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తూ ప్రమాదం బారినపడి మృతి చెందిన శ్రీదేవి మృతదేహాన్ని ఆదివారం ఆయన మేదరబస్తీలో సందర్శించి ఘన నివాళులర్పించారు. మృతురాలు శ్రీదేవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, కుటుంబానికి రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. శ్రీదేవి మృతితో భద్రాచలం పుణ్యక్షేత్రంలో రక్షణ వ్యవస్థ డొల్లతనం బహిర్గతమైందన్నారు. భద్రాచలం ఏజెన్సీని, రాములోరి సన్నిధిని కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, భద్రాచలంపై వరాల జల్లు కురిపించడం మినహా ఒక్క పైసా నిధిని విడుదల చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో భద్రాచలం, పరిసర ప్రజలకు, సందర్శనకు వచ్చిన భక్తులకు కాలాలకతీతంగా తిప్పలు తప్పడం లేదని అన్నారు. ఆయన వెంట సాబీర్‌పాషా ఉన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ మృతికి ఎస్పీ సంతాపం





- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సూచన

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 1 - (ప్రభాతవార్త):

భద్రాచలంలో విధి నిర్వహణలో భాగంగా శనివారం ప్రమాదశాత్తు కాలువలో జారిపడి ప్రాణాలను కోల్పోయిన వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి ఎస్పీ వినీత్ సంతాపం తెలిపారు. ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి శ్రీదేవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారిక లాంఛనాలతో ఆమె అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ సతీమణి ప్రతీ, ఓఎస్డీ టి.సాయి మనోహర్ కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్‌తో పాటు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆమె భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు. దురదృష్టవశాత్తు జరిగిన ఈ ఘటనకు ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పోలీస్ అధికారుల అసోసియేషన్ తరపున రూ.20 వేలు దహన సంస్కారాల నిమిత్తం అందించారు. 1995 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీదేవి ఒక మంచి పోలీస్ అధికారి అని, ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్, భద్రాచలం టౌన్, కొత్తగూడెం 2 టౌన్, పోలీస్ కంట్రోల్ రూమ్, కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆమె మరణం జిల్లా పోలీస్ శాఖకు తీరని లోటని అన్నారు.

## మున్నూరుకాపుల ఐక్యతకు నిదర్శనం

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ, యంపి రవిచంద్ర

ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 01 :



మున్నూరుకాపుల ఐక్యతకు నిదర్శనమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మంలోని బస్‌డిపో రోడ్‌లో రాజ్యసభ సభ్యులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సంర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మున్నూరు కాపులు ఐకమత్యంగా ఒకతాటిపై నిలబడాలని కోరారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో మున్నూరుకాపులందరూ ఐక్యతను ప్రదర్శించి ఆత్మీయ కలయికతో ముందుకుసాగాలన్నారు. అనంతరం మంత్రి, రవిచంద్రను గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వర్రావు, రాష్ట్ర ఉమ్మడి జిల్లా ప్రతినిధులు ఆకుల గాంధీ, వద్దిరాజు కిషన్ , మేకల భిక్షమయ్య తోట వీరభద్రం, బచ్చు విజయ్‌కుమార్, మెంతుల శ్రీశైలం, ఆకుతోట ఆదినారాయణ, మాడంశెట్టి హరిప్రసాద్, జాబిశెట్టి శ్రీనివాస్, పొన్నం వెంకటేశ్వర్లు, గోలి చిన్నా పాల్గొన్నారు.

# మనం చదువుకున్న పాఠశాల దేవాలయంతో సమానం

**-ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల, శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మనకు విద్యా బుద్ధులు నేర్పి, మనలను ఇంతటి స్థాయిలో ఉంచిన మన పాఠశాల మనకు దేవాలయంతో సమానం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల, శాంతి నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడుతూ.. మనం చదువుకున్న బడి, అమ్మ ఒడి, తెలిసిన గుడిని ఎప్పుడూ మరచిపోకూడదన్నారు. మనకు ఓనమాలు నేర్పిన పాఠశాలల అభివృద్ధి కోసం మనం తప్పక కృషి చేసి పాఠశాల, కళాశాల అభివృద్ధికి సహకారం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సంస్కృతి విదేశాల్లో బాగా ఉందన్నారు. ఒకానప్పుడు పాఠశాల, కళాశాల శిథిలావస్థలో ఉన్నదని, దాన్ని చూసినపుడు గుండె ఎక్కడో చివుక్కుమున్నదని, దానికి పూర్వ వైభవం తీసుకురావాలని గత ప్రభుత్వ హయాంలో నాడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి నిధులు ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. ఆయన కూడా స్పందించి కొంత నిధులు మంజూరు చేశారని, రెండవ సారి ప్రభుత్వం వచ్చాక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దానిపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మన ఊరు మన బడి పథకంలో పెట్టి అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. మన ఊరు, మన బడి పథకం ద్వారా శాంతి నగర్ పాఠశాలకు రూ.2.50 కోట్లు, రూ.50లక్షలు బల్లాల కోసం పువ్వాడ ఫౌండేషన్ ద్వారా అందిచామన్నారు. కళాశాలలో నేడు 700 మందిపై చిలుకు విద్యార్థులు చదువుకుంటున్నారని, పాఠశాలలో నేడు 500 మంది విద్యార్థులు ఉన్నారని, ఒకే ప్రాంగణంలో దాదాపు 1200 మంది విద్యార్థులు చదువుకోవడం గర్వంగా ఉందని, పాఠశాల, కళాశాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ పువ్వాడ కృష్ణ, టీచర్స్ బోస్, రాజు, కృష్ణ కుమారి, దొడ్డ వినోద, నాగేంద్రమ్మ, లెక్చరర్స్ నాగభూషణం, అశోక్‌బాబు, రామా చార్యులు, వీవీపీ రామారావు, వీవీఎల్ఎన్ శర్మ, కృష్ణయ్య, కృష్ణ తదితరులను శాలువాతో సత్కరించారు. పూర్వ విద్యార్థి, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు గిరి, అహ్మద్, కలిక్, రాంబాబు, బస్కి నాయక్, భవాని ప్రసాద్, ఏఎస్ నాయుడు, చంద్ర శేఖర్, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, గౌస్, పులిపాటి ప్రసాద్, అమంచి సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## కరుణమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు తల్లి కరుణమ్మ మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో ఉంచిన ఆమె పార్థివదేహాన్ని సందర్శించి ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు సంగతి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుమారులు లింగాల కమల్‌రాజ్, లింగాల రవి కుమార్ కుటుంబాలను కలిసి ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రఘాడ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఆర్‌జేసీ కృష్ణ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## లేబర్‌కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి గృహలక్ష్మి కింద రూ.5లక్షలు ఇవ్వాలి

**-భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బల్లేపల్లిలో మూడవ డివిజన్‌లో భవన నిర్మాణ కార్మికుల ముఖ్యుల సమావేశం జరింగింది. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న హాజరై, మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికులకు గృహలక్ష్మి పథకం కింద 5 లక్షలు ఇవ్వాలని, అలాగే నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం కార్మిక బంధు 10 లక్షలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, శేషు రూపంలో వచ్చిన వెల్ఫేర్ బోర్డు నిధులు తెలంగాణ ప్రభుత్వం దారి మళ్లించొద్దని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిండు అసెంబ్లీలో భవన నిర్మాణ కార్మికులకు సైకిల్ ఇస్తానని, మోటార్ సైకిల్ ఇస్తామని చేసిన వాగ్ధానాన్ని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పుల్లారావు, నారాయణ, ఉపేందర్, చింతల వెంకన్న, మల్లేష్, వీరయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లెజండరీ ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం



**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్మల్ హృదయ స్కూల్ ఆవరణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కేసీఆర్ లాంటి లెజెండరీ ఉద్యమ నేత, లెజెండరీ ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో మంత్రిగా ఉండటం నా పూర్వజన్మ సుకృతం అని, ఉద్యమ నేతనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం గొప్ప విషయం అని అన్నారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఖమ్మం నియోజకవర్గంకకు మంత్రి పదవి ఎప్పుడూ, ఏ ప్రభుత్వం ఇవ్వలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు ఆ అవకాశం ఇచ్చారని, వారు క్యాబినెట్‌లో మంత్రి పదవి రావడం వల్ల నేడు వేల కోట్ల నిధులు తీసుకురాగలిగినమని అన్నారు. ఇక్కడ ఎవరికి ఇబ్బంది కలుగకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా ప్రయోజనాలను కాపాడుతూ ముందుకు సాగుతున్నామని అన్నారు. బుద్ధిజీవులంంతా ఆలోచించాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి మళ్ళీ గెలిపించాలని కోరుతున్నానని అన్నారు. ప్రైవేట్ నిర్మల్ హృదయ పాఠశాల మ్యానేజ్మెంట్ సాంబశివా రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి భారత్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ శ్రీవిద్య నాగరాజు, బత్తుల మురళీ, గొల్లపూడి రామ్‌ప్రసాద్, కేశా వీరన్న, రాంచందర్, టీవీ అప్పారావు, సుధాకర్ రెడ్డి, న్యూ విజన్ ప్రసాద్, శెట్టి భాస్కర్, ఆర్‌వీఎస్ యాదవ్, పవన్, కిషోర్, సందీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో స్వచ్ఛత హీ సేవా

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



పౌరుల జీవన విధానంలో స్వచ్ఛత ఒక మౌళిక సూత్రంగా మారాలని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్ లోని పలు ప్రాంతా లలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్‌లోని కార్యాలయం, కమ్యూనిటీ హాల్లఓ శుభ్రం చేసి, చెత్తా చెదారం తొలగించారు. కార్యక్రమంలో ఆర్పి మహేశ్వరి, అంగన్వాడీ టీచర్లు ఉమా, విజయలక్ష్మి, ఖసిమున్, మున్సిపసల్ జవాను వెంకట నారా యణ, మహిళా సంఘ నాయకులు ఝాన్సీ, రాణి, విమలా, బతుక మ్మా, నాగమ ణి, బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కే.లాల్, ఇస్మాయిల్, జబ్బార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త,అక్టోబర్01:**



మండలంలోని సంతోష్ నగర్ నందు గల బాలవెలుగు విద్యార్థులకు ఆదివారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 సింగరేణి పదవీ విరమణ ఉద్యోగి అయితంరాజు యాదగిరి ఆధ్వర్యంలో రూ.52 వేల విలువగల స్కూల్ యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా,మంగీలాల్. స్కూల్ నిర్వహాకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
స్వచ్ఛా భారత్‌లో భాగంగా 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో కాలువలు, చెత్త, చెడు మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అదేవిధంగా డివిజన్ ప్రజలకు శుభ్రతపై అవగాహన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర దీపికలు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## అధికారిక లాంఛనాలతో

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అధికారిక లాంఛనాలతో పోలీసు అధికారులు అంత్య క్రియలు నిర్వహించారు. మేదరబస్తీలోని వారి స్వగృహం నుంచి మొదలైన అంతిమయాత్ర సూపర్‌బజార్ మీదుగా పాత డిపో రోడ్‌లోని హిందూ శ్మశాన వాటికలో జిల్లా సాయుధ దళ పోలీసుల చేత పరేడ్ నిర్వహించి మూడుసార్లు గాల్లోకి కాలునపలు జరిపి అంత్యక్రియలను జరిపించారు. శ్రీదేవి మృతితో బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులను పోలీసు అధికారులు ఆత్మస్థైర్యాన్ని నింపారు.




# రాబోయే ఎన్నికలలో కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు



అశ్వాపురం,అక్టోబర్01,ప్రభాతవార్త. రాబోయే ఎన్నికలలో కేసీఆర్‌కు గుణపాఠం చెప్పేందుకు రాష్ట్రప్రజలు సిద్ధంగా వున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమానికి ఇంచార్జిగా హాజరై మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,పోలింగ్ బూత్‌ల అధ్యక్షులు,శక్తి కేంద్రాల ఇంచార్జీల నియామకం, మండల స్థాయిలో పార్టీ అబివృద్ధిపై చర్చించి కార్యాచరణ రూపొందించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సీతారామపురంలోని మానవీయ వృద్ధాశ్రమంలో శ్రమదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సున్నం సారయ్య,ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,పోలింగ్ బూత్ అధ్యక్షులు సురకంటి మల్లారెడ్డి,బట్టు నరేష్,జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు నివాళులు

మణుగూరు రూరల్,అక్టోబర్ 01 ప్రభాతవార్త:



మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం పట్టణంలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవికు మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 2 నిమిషాలు మౌనం పాటించి,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ.రమాకాంత్,ఎస్సైలు శ్రీనివాస్,రాజేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## రహదారి గుంతలను పూడ్చిన పోలీసులు

### - సామాజిక బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన సిఐ.రమాకాంత్

మణుగూరు రూరల్,అక్టోబర్ 01 ప్రభాతవార్త:

ఆయన మణుగూరు మండలం నూతనంగా భాధ్యతలు స్వీకరించిన



పోలీస్ అధికారి(సిఐ.రామాకాంత్) మణుగూరు–ఏటూరునాగారం ప్రదాన రహదారి నిత్యం భారీ వాహనాల రాకపోకలు, వర్షాల దాటికి పూర్తిగా గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం తమ సిబ్బందితో కలిసి మణుగూరు మండల పరిదిలోని బిటిపిఎస్,రైల్వేలైన్ తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. గుంతలు పూడ్చడం తమ పని కాకపోయిన సామాజిక బాధ్యతతో ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతులు చేపట్టాని లారీ ఓనర్స్ అసోసియేషన్‌తో కలిసి వారితో మాట్లాడి..సిఎస్‌పి కాటా నుండి సాంబాయిగూడెం బిటిపిఎస్ వరకు ప్రమాదకరంగా ఉన్న పెద్ద పెద్ద గుంతలను జేసిబిలతో లెవెలింగ్ చేయించి మట్టి,కంకరతో పూడ్చి..ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ సిఐ తన దైనశైలిలో స ్పందించారు. సిఐ వెంట ఎస్సై శ్రీనివాస్,లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీను,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన చంద్రకళ

అశ్వాపురం,అక్టోబర్01,ప్రభాతవార్త.

హైదరాబా ద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ లో మండల కేంద్రానికిచెందిన మొర్శనేని చంద్రకళ సత్తాచాటి నాలుగు విభాగాలలో బంగారు పతకాలు సాధించింది. షాట్‌పుట్, హమ్మర్‌త్రో, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఆమె సాధించిన ఘనతకు ఉమ్మడిఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత,అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద అభినందనలు తెలిపారు.



## వృద్ధులకు ఘన సన్మానం

అశ్వాపురం,అక్టోబర్01,ప్రభాతవార్త.



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీతారామపురంలోని మానవీయ వృద్ధాశ్రమానికి చెందిన డొప్పలపూడి సత్యనారాయణతో పాటు వృద్ధులను జిల్లా అధికారులు సన్మానించారు. అందులో భాగంగా ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులను వయో వృద్ధుల సంక్షేమ అధికారిణి విజేత,స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి లెనీనా శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వాసిరెడ్డి రమేష్‌బాబు,కమటం వెంకటేశ్వరరావు,దైద నారాయణరెడ్డి,ఆసా శ్రీనివాసరావు,వీరమాచినేని రాజశేఖర్,టి అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచికంటినగర్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

అశ్వాపురం,అక్టోబర్01,ప్రభాతవార్త.



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం పంచాయతీలోని మంచికంటినగర్‌లో సర్పంచ్ బానోత్ శారద ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు మెగా శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో కలసి గ్రామస్తులు మంచికంటినగర్‌లోని వీధులను శుభ్రపరిచారు.ఈ కార్య క్రమంలో వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,పంచాయతీ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే గంజి షాహిద్,చిలకా వెంకటరామయ్య,మడిపల్లి రమేష్,రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణచైతన్య,గ్రామపెద్దలు,మహిళలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడి ఉద్యోగుల ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త,అక్టోబర్01:



మణు గూరు పట్టణంలో ఆదివారం అంగన్ వాడి ఉద్యోగులు నిరసన ఆందోళన నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారిం చాలని కోరుతూ పట్టణంలో బతుకమ్మలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు ప్రభుత్వ వైఖరి పట్ల బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలు వాయిదా

### -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త,అక్టోబర్01:




సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌తో పాటు మరి కొన్ని సంఘాలు ఓటమి భయంతోనే ఎన్నికల వాయిదాకు కుట్రపన్నుతున్నాయని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని కేఎల్ మహేంద్ర భవన్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గుర్తింపు సంఘం కాలపరిమితి పూర్తయిన సింగరేణి సంస్థ యాజమాన్యం ఎన్నికలు నిర్వహించకపోవడంతో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండతో టీబీజీకేఎస్ మిగతా సంఘాలు సింగరేణి ఎన్నికలు నిర్వహించకుండ అడ్డు పడుతున్నాయని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ ఏఐటీయూసీ గెలుపును ఆపలేరన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు మల్లెల రామనర్సయ్య, ఆవుల నాగరాజు, అబ్దుల్ సుభానీ, కొడిరెక్కల శ్రీనివాసరావు, సాయి ప్రకాశ్ చారి, ఆంథోని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో మెగా శ్రమదానం

మణుగూరు, ప్రభాతవార్త,అక్టోబర్01:

పరిశుభ్రత కోసం చేతులు కలుపుదాం అనే నినాదంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పలుపులో భాగంగా మణుగూరు మండలంలో ఆదివారం మెగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల సెప్టెంబర్ 15 నుంచి జిల్లాలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఒక గంటపాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఇంటి పరిసరాను శుభ్రం చేసేందుకు చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మణుగూరు కోర్టు, మున్సిపాలిటీ, తహాసీల్దార్ తదితర కార్యాలయాల్లో శ్రమదాన నిర్వహించారు.



# 'వార్త ఎఫెక్ట్'- పండ్ల మొక్కలను పంపిణీ చేశారు

-వార్త కథనానికి స్పందన-పర్యావరణ అధికారులపై జీఎం ఆగ్రహం-వార్త కథనానికి కార్మికులు, అధికారులు ప్రశంసలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఓసీ ప్రభావిత నిర్వాసిత ప్రాంతాల్లో పంపిణీ చేయాల్సిన పండ్ల మొక్కలను జీఎం కార్యాలయం ఆవరణలో పడేసిన దృశ్యాలతో 'వార్త' లక్ష్యం ఎండిపోతుంటే..రూ.లక్షలు నీళ్లపాలేనా' అనే శీర్షికతో శనివారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంతో స్పందించిన జీఎం వెంటనే పర్యావరణ



అధికారులతో ఆగ్రహం చేస్తూ వెంటనే మొక్కలను ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఇంత కాలం పంపిణీ చేయకుండా ఎందుకు తాత్సారం చేశారంటూ ఆగ్రహం చేసినట్లు సమాచారం. వెంటనే పర్యావరణ అధికారులు జీఎం కార్యాలయం ఆవరణలో ఉన్న పండ్ల మొక్కలను పంపిణీ చేసేందుకు జీఎం కార్యాలయం ఆవరణలో ఉన్న మొక్కలను తీసుకెళ్లడం విశేషం. అంతే కాదు వార్తలో ప్రచురితమైన కథనంతో సింగరేణి కార్మికులతో పాటు పలువురు అధికారులు సైతం ప్రశంసించడం గమనార్హం.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఇల్లందు ముందంజ...

ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్01 ప్రబాతవార్త:



బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనలో ఇంల్లదు ఏరియా ముందజలో ఉన్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 2,12లక్షల టన్నులుకాగా 3.3లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు.లక్ష్యానికి మించి ఉత్పత్తి సాధించటం జరిగిందన్నారు.దీంతో పాటు రవాణ సైతం పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులో సైతం ఏలాంటి అటకాలు,ప్రమాధాలు జరగకుండా ఉత్పత్తి లక్ష్యన్నిసాధిస్తామన్నారు.దీంతో పాటు కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.మరి కొన్ని నెలల్లో నూతన ఓసీలో సైతం బొగ్గు ఉత్పత్తి ప్రారంభం అవుతందన్నారు.

## మహిళలకు సేవాసమితి ఉచిత శిక్షణలు

ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త3:



సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా పరిధిలో 125 మంది మహిళలకు ఉచితంగా అందించే శిక్షణా కేంద్రాన్ని జీఎం జాన్ ఆనంద్, సేవాసమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్‌లు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతూ, మూడు నెలలపాటు, నిరుద్యోగ మహిళలకువారికి అసక్తి కలిగిన మగ్గం,టైలరింగ్,బ్యూటీషన్ కోర్సులో శిక్షన ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణ పాందిన వారికి సర్టిఫికేట్ సైతం జారీ చేయటం జరుగుదిదన్నారు.శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందేందుకు ఆవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైజీఎం మోహన్,సేవాసమితి సభ్యులు విజయ,సులక్షణ,ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ,బిజేపి నాయకుల స్వచ్ఛ్ భారత్



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్01, ప్రబాతవార్త:

ప్రధానీ మోదీ పిలుపు మేరకు బిజేపీ బీసీ మోర్చా అధ్వర్యంలో శనివవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వంహించారు.ఈ సందర్భగ నాయకలుమాట్లాడుతూ,మనం నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగ ఉంచుకోవటం మన భాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.బిజేపి నిర్వహించిన కార్యక్రమంలో మావునూరి మధు, శివకూమార్, నందీవ్, నరసింహారావు, దోమల మహేశ్వరరావు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.ఇదిఇలా ఉండగ ఎస్‌బిఐ



అధ్వర్యంలోస్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మేనేజర్ పీసీ ప్రథాన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి,వంశీరెడ్డి, సాంబశివ, ఆర్మీగార్స్ణ్, సబ్‌స్టాప్ బి.శ్రీను, కిషోర్,సాయి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి కలిపించాలి



ఇల్లందు,అర్బన్,ఆక్టోబం01, ప్రబాతవార్త:

ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు లేక పస్తులు ఉండాల్సి వస్తుందని తక్షణమే వారికి తగిన ఉపాధి అవకాశాలు కలిపించాలిని ఇఫ్టూ రాష్ట్రప్రధాన కార్యాదర్శి పాయం వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం చంద్రపూల్లారెడ్డి మోమోరియల్ భవనంలో నిర్వహించినఇఫ్టూ అనుభంధ ట్రాక్టర్ డ్రైవర్స్‌సంఘం సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఏర్పడాక లారీ,ట్రాక్టర్ డ్రైవర్స్ జీవనం అస్తవ్యస్తంగామారిందన్నారు.పూర్తిగా మట్టి,బండారాయి.ఇసుక తోలకాలపై అదారపడి నడిచే ట్రాక్టర్లను ఫారెస్ట,రెవిన్యూ,పోలీసు,సింగరేణి అధికారులు అడ్డుకుంటుట్రాక్టర్లను నిలిపివేస్తున్నట్లు ఆరోపించారు.దీంతో లక్షలు వెచ్చించి ట్రాక్టర్లు కోనుగోలు చేసిన యాజమానులు,వీటిని నడిపించే డ్రైవర్లుల కుటుంబాలురోడ్డున పడాల్సివస్తుందన్నారు.ఈ సమస్యలను ఫ్రభుత్వమే పరిష్కరించాలన్నారు.ఈ సమూవేశంలో నాయకులు షావలి,కటుకుంరి రాంబాబు,సమ్మయ్య భాస్కర్,సురేష్,కోటీ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి హరికకు బస్తీవాసుల ఘన సన్మానం



ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్01, ప్రబాతవార్త1:

పట్టంలోని 22వ వార్డు వినోభాకాలనీకి చెందిన ఇల్లుటూరి హరిక జూనియర్ సివిల్ జడ్జీగా నియమకం కావటం పట్ల జడ్జీ సొంత బస్తీ వాసులు శనివవారంశాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భగ బస్తీవాసులు మాట్లాడుతూ,మా ప్రాంతినికి చెందిన ఇల్లుటూరి లక్ష్మయ్య,సరస్వతి దంపతుల కుమార్తై హరిక అత్యన్నతపదవీలో ఉండటం మాకు,మా బస్తీకి ఇంల్లదుకు గర్వకారణం అమన్నారు.భవిష్యత్తులో మర్ని ఉన్నత పదవు అధిరోహించి పుట్టిన ఊరికి మరింత గుర్తింపుతీసుకోనిరావాలంటు హరిక పై పూల వర్షం కురిపిస్తు అ భగవంతుడిని వేడుకుంటు అయన ఆశీస్సులు ఎల్లవేళ ఉండాలని కోరుకున్నార.ఈ సందర్భంగబస్తీవాసులు హరికకు పూలదండలు,పుష్పగుచ్చాలు ఇస్తు,శాలువాలతో సత్కరించారు.ఇంతటి గొప్ప కూతురిని కని ఉన్న చదువులు చదివించిన హరికతల్లిదండ్రులను బస్తీవాసులు అభినందించారు.ఈ సన్మానం చేసినవారిలో బి.వెంకటేశ్వరఉ్లు,నెమలి ధనలక్ష్మి,కొర్లపాటి కిరణ్,జన్ను సర్వయ్య,మాతంగిరాజేష్,తాండ్ర వెంకటస్వామి,మల్లెపాటి వెంకటి,నెమలి ఎల్లయ్య,గుండెపాక భానతమ్మ,సుందరగిరి శ్రీను, భారతి, గాడదపల్లి భారత్ తదితరులు పాల్గొన్నారు.




## పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



గుండాల, అక్టోబరు 1 ప్రభాతవార్త :

పివైఎల్ మండల కమిటి సమావేశం ఆదివారం జరిగింది. సంఘం రాష్ట్ర నాయకులు యనగంటి గణేశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఎన్నికల ముందు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి నేటికి 9 సంవత్సరాలు పూర్తికావస్తున్నా ఉన్న ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉద్యోగాల్ని తొలగించిన ఘణత బిజేపీకే దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. వివిధ ఉద్యోగాలకు అర్హత ఉన్న సుమారు 40 కోట్ల యువత దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకావాల కోసం వేచి చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సైతం 40 లక్షల మంది నిరుద్యోగులు అవకాశాల కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం ( పివైఎల్ ) రాష్ట్ర 8వ మహాసభలు ఈ నెల 12, 13న మమబూబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, 12న భారీ బహిరంగ సభకు యువత అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూనెం మంగయ్య, సనప కుమార్, కుంజా రమేశ్, పూనెం కృష్ణ, కుంజా నరేశ్, పాయం లాలయ్య, ఈసం కృష్ణ పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



గుండాల, అక్టోబరు 1 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న ఎస్‌సి హాస్టల్ వార్డెన్ విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తక్షణమే అదికార్లు చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్షి షాహిద్, పిడిఎస్‌యు డివిజన్ నాయకులు నరేందర్లఉ అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. గత సంవత్సర కాలంగా హాస్టల్ వార్డెన్ విధులకు హాజరైన దాఖలాలు లేవని ఈ యేడాది ప్రారంభం నుండి అడ్మిషన్లఉ తీసుకొనే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులకు మెనో ప్రకారం ఆహారం అందడం లేదని అన్నారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్ను సస్పెండ్ చేసి కొత్తవారిని నియమించాలని వారు డిమాండ్ చేసారు. లేని యెడల ఐడిడిఎని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## గుమ్మడి ఎన్నికల క్యాంపు కార్యాలయం ప్రారంభం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు ఎమ్మెల్యేగా స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో దిగనున్న గుమ్మడి అనురాధ ఆదివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ఎన్నికల క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ఇల్లెందు ప్రాంతంలోని ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి తనకు పూర్తి మద్దతు ఉందని పూర్తి స్థాయిలో ప్రజల నుంచి అభిప్రాయం సేకిరంచిన తర్వాతనే తాను ఎన్నకల భరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు ఎంతో ఆత్మాభిమానం కలవారిని ప్రస్తుత రాజకీయాలు పాలకులతో విసుకు చెందుతున్నారని పేర్కొన్నారు. గిరిజన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే స్వతంత్ర్య అభ్యర్తిగా పోటీలో ఉంటున్నాని తనకు మద్దత్తు కోరుత ఇప్పటికీ లెఫ్ట్ పార్టీలకు లేక రాశానని తెలిపారు. ప్రజలందరూ తనకు మద్దతు తెలపాలని కోరారు.

# తుమ్మల ఓటమికి కీలక పాత్ర కేటీఆర్‌దే

## -రాములోరిని మోసం చేసిన గనుడు కేసీఆర్ -విలేకరులతో కాంగ్రెస్ నేత డా. మట్టా



సత్తుపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాతగా పేరుపొందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గత పాలేరు అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి ప్రధాన పాత్ర కేటీఆర్ పోషించారని, ఈ సంగతి ప్రజలందరికీ తెలుసని, ఓడిపోయి ఇంటి వద్ద కూర్చున్న తుమ్మలకు మంత్రి పదవి ఇవ్వామని అనడాన్ని జిల్లా కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్ తప్పు పట్టారు. చేశారు. సత్తుపల్లి లో ఆయన క్యాంపు కార్యాలంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆనాటు టీఆర్ఎస్‌కు ఉనికి లేనందున తుమ్మల ఇంటి చుట్టూ సీఎం కేసీఆర్ సూచనలతో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు తిరిగి పార్టీలో చేర్పించుకొని జిల్లాలో టీఆర్ఎస్ బలం పెంచుకున్నారని డా. మట్టా గుర్తు చేశారు. సత్తుపల్లి సభలో దళిత బంధు పేరుతో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని చివరికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ. 100 కోట్లు ఇస్తానని వాగ్దానం చేసి ఈ హామీ నెరవేర్చకుండా దేవుడినే మోసం చేశారని, దీనికి ప్రతిఫలంగా శనివారం జరగాల్సిన కేటీఆర్ పర్యటన వర్షం రూపేనా రాములోరు అడ్డు తగిలి సభను రద్దు చేయించారని డా. దయానంద్ విమర్శించారు. సత్తుపల్లి సభలో దళిత బంధు నియోజకవర్గమంతా అమలు చేస్తామని వాగ్దానం చేశారని, తూతూ మంత్రంగా జీవో కాపీ కూడా జారీ చేశారని, దమ్ముంటే ప్రతి దళిత కుటుంబానికి 2వ తేదీ నుండి వారికి ఖాతాలలో రూ. 10 లక్షలు జమ చేయమనండి అని ఆయన సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లతో గెలిచి చివరికి వారిపైనే అక్రమ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్యే సండ్ర పతనానికి ఈ కేసులే నాంది అని మట్టా అన్నారు. భట్టి విక్రమార్కుడు కాదు పార్టీలు మారే వట్టి విక్రమార్కుడు ఈ ఎమ్మెల్యే సండ్ర అని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన వెంట బీసీ జాతీయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, ఐఎన్‌టియుసీ కొత్తగూడెం సింగరేణి ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు తదితరులున్నారు.

**ఎన్నికల స్టంట్ దళిత బంధు .............**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాల, మాదిగలను మరో సారి మోసం చేసే విధంగా మంత్రి కేటీఆర్ దళితబంధు ఇస్తామని గారడి మాటలు చెప్పారని, వీరి మాటలు సత్తుపల్లి నియోజకవర్గంలో దళితులువినేంత పిచ్చి వాళ్లుకాదని, మాజీ మంత్రి సంభాని అనుచరులు తీవ్రంగా బీఆర్ఎస్ పాలనను దుయ్యబట్టారు. సత్తుపల్లిలో ఆదివారం ఆ పార్టీ మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, గోళ్ల అప్పారావులు విలేకరులతో పై విధంగా అన్నారు. రానున్న ఎ న్నికలలో దళితుల ఓట్లు కొల్లగొట్టడానికి అమలు కాని హామీలు ఇస్తున్నారని వారు అన్నారు. గతంలో దళితుడికి సీఎం పదవి ఇస్తామని, మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని, హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు ఇస్తామని అక్కడ దళితులందరినీ మోసం చేశారని, ఇక్కడ కూడా కేటీఆర్ మోసపూరిత వాగ్దానాలు చేశారని సాల్మన్ రాజు, వేణు, అప్పారావులు ఆరోపించారు.

**కేటీఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది :**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కేసీఆర్ కుటుంబ పాలనపై ప్రజలకు విరక్తి కలిగిందని, మంత్రి కేటీఆర్‌కు ఓడి పోతామనే భయం పట్టుకొని సత్తుపల్లి సభలో కారుకూతలు కూసి మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎంపి కాంగ్రెస్ ఎన్నికల కో కన్వీకర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించడాన్ని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్ ఖండించారు. కాంగ్రెస్ మరియు టీడీపీ ఓట్లతో గెలిచి ప్రజలను వెన్నుపోటు పొడిచి అధికార పార్టీలో చేరాడని, త్వరలో ప్రజల చేతిలో సండ్ర ఓటమికి గురి కాక తప్పదని ఆయన జ్యోస్యం చెప్పారు. ఆయనతో పాటు ఐఎన్‌టియుసీ సెంట్రల్ నాయకులు రావి నాగేశ్వరావు, హరి కృష్ణ తదితరులున్నారు.




## లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం :ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట ఏజెన్సీ,అక్టోబర్ 1,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో కంటి పరీక్షా శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అధ్యక్షులు, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కావ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంతో మంది పేద ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయమని అన్నారు. కంటి పరీక్షల ద్వారా మండలంలోని అన్ని మారు మూల గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆస్పత్రి నిర్మించిన ఇంటర్నేషనల్ జీఎంపి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్‌బాబు దంపతులను ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సీహెచ్. శివ ప్రసాద్, ఫాస్ట్ జిల్లా గవర్నర్, ధార కృష్ణారావు, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ తాతునూరి సత్యనారాయణ,రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జోన్ చైర్మన్ ప్రభాకర్, రీజియన్ చైర్మన్ చలపతిరావు, డా. కృష్ణ చైతన్య, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉండ్రు వరలక్ష్మీ, కిషన్ రాయ్ లయన్స్, తోట కూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ధార మల్లిఖార్జునరావు, కొమ్మినేని శివ ప్రసాద్, రీజియన్ చైర్మన్ చలపతిరావు, పితాని సత్యనారాయణ, దొడ్డా కృష్ణయ్య, జంగా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, ఏపూరి రాజారావు, వై. బుచ్చి రామారావు, జాల వరలక్ష్మీ, ఉప సర్పంచ్ ధార యుగేందర్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 01, ప్రభాతవార్త: సోమవారం మండలానికి విచ్చేస్తున్న స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పర్యటనను విజయవంతం చేయాలని ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు పిలుపు నిచ్చారు. అభివృద్ధి పనులలో భాగంగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకుఅదనపు గదులు మరియు చుట్టూ ప్రహరీ మంజూరాయిందని, ఈ శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న మెచ్చాపర్యటనను మండలంలోని బిఆర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈయన వెంట మామిళ్ళపల్లి లక్ష్మణరావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, జమలయ్య తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతం అయిన దుమ్ముగూడెంలోని అనేక ఆదివాసీ గ్రామాలలో ప్రజలు జ్వరాలతో తల్లడిల్లుతున్నారని, గ్రామాలలో వైద్యశిబిరాలను నిర్వహించి జ్వరాలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెల్లం హరికృష్ణ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. పల్లెల్లో సరైన వైద్యసదుపాయాలు లేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే లక్షల్లో ఫీజులు వదులుతున్నాయని, పేద ప్రజలు ఆర్థికంగా అప్పుల పాలవుతు న్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ లోని ప్రజలు జ్వరాల భారిన పడకుండా వైద్యఆరోగ్యశాఖ పీహెచ్‌సీలలో 26 గంటలు వైద్యాధికారులు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండలంలో స్వచ్ఛతా హీ సేవా



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 01, ప్రభాతవార్త: ప్రధాని మోదీ పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకులపాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి సున్నం లలిత, జడ్పీటిసి లాలమ్మలు పాల్గొని పరిసరాలనుశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం అందరి భాధ్యత అన్నారు.పరిసరాల పరిశుభ్రతలో ముదుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. మండంలోని పలు పాఠశాలలు, కార్యాలయాలలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ పబ్బా, సిడిపిఓ నిర్మలాజ్యోతి పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో స్వచ్ఛతహీ సేవా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : అన్ని గ్రామపంచాయతీలలో ఆదివాసీ శ్రమధానాన్ని నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ముత్యాలరావు, సిబ్బంది శ్రమధానాన్ని నిర్వహించారు. అలాగే పలు గ్రామపంచాయతీలలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు ఈ శ్రమధానంలో పాల్గొని పిచ్చిమొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించారు.

## పుల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని వైట్‌నాగారం గ్రామానికి చెందిన పాయం పుల్లయ్య అనే పశువుల కాపరి శనివారం పిడుగుపాటుకు మృతిచెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. పిడుగు పాటుతో మృతిచెందిన పాయం పుల్లయ్య కుటుంబాన్ని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ఆదివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పిడుగుపాటుకు గురై మృతిచెందిన పుల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుడు పుల్లయ్య కుటుంబానికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, బిల్ల ముత్యాలరావు, నిమ్మల మధు, కాక కామయ్య, వేల్పుల చలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత సమాజం కోసం కృషి చేయాలి



సారపాక, ప్రభాతవార్త : గ్రామపంచాయతీలోని ప్రధాన కూడలి వద్ద దేశవ్యాప్తంగా చేస్తున్న స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. . గ్రామంలో రోడ్లను ఊడ్చి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ప్రజలంతా ఆరోగ్యం ఉంటారని అన్నారు స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చెత్త రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.

# సమన్వయంతో గెలుపు సాధిద్దాం: నామా

## జమ్మిక్కులు ఏవైనా గెలిచేది టీఆర్ఎస్ పార్టీయే

*కారేపల్లి,అక్టోబర్ 1 ప్రభాతవార్త :*

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి టీఆర్ఎస్ అభ్యర్ధి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాత మదుసూదన్, వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదివారం పేర్కొన్నారు. సింగరేణి మండల కేంద్రంలో కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్ యందతు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి ఉమాశంకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నగారాను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కారేపల్లిలో టాప్ లేని ఎన్నికల రథం పై ఎక్కి జనాలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. భారీ ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నామ పూలమాల వేసి నివాళులర్పించారు. ర్యాలీలో మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నామకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఖమ్మం ఎంపీ నామ మాట్లాడుతూ.... నేనున్నా ఏ ఇబ్బందీ లేదు.... అందరం సమన్వయంతో ఐకమత్యంతో ముందుకు సాగి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించుకుందామని పేర్కొన్నారు. అనంతరం ప్రతి బూత్‌లో మంచి మెజార్టీ వచ్చేలా శ్రమించాలన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్ధికి ఓటు వేస్తే కేసీఆర్‌కు వేసినట్లేనని అన్నారు. ఇంతకు ముందు జరిగిన పొరపాట్లు ఈ పర్యాయం జరగకుండా చూసుకోవాలన్నారు.





రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా కలసికట్టుగా పని చేయాలని ఉద్బోధించారు. ఈ ఐదేళ్ళలో ఎన్నడూ కనిపించని వారు ఇప్పుడొచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. 6 గ్యారంటీలు అంటూ ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్నారని, వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో వాటి అడ్రస్ లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలులో లేవన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్దిపొందుతూనే ఉన్నారని అన్నారు. ఎవరెన్ని జమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, 3సారి చేసీఆర్ సీఎం కావడం చరిత్ర అన్నారు. రైతు బిడ్డగా గ్రామాల్లో కష్టాలు దగ్గరగా చూశాను, తాగు, సాగు, నీరు లేక అప్పులతో ఆత్మహత్యలు పరంపరను ఈ కళ్ళతో చూశానన్నారు. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా పురోగమిస్తుందన్నారు. రైతు బందుఒక చరిత్ర అని, రైతుల ఖాతాల్లో రూ. 75వేల కోట్లను జమ చేయడం అత్యద్బుతమని పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ... కేసీఆర్ దిశా నిర్ధేశాన్ని సఫలం చేయాలన్నారు. ఈ 2పార్టీల వల్ల అయ్యేదేమీ లేదన్నారు. అందరం మాటల్లో కాకుండా చేతల్లో చూపించి, పార్టీ అభ్యర్ధి మదన్‌లాల్‌ను మంచి మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మదు మాట్లాడుతూ.... మదన్‌లాల్ గెలుపే పార్టీ గెలుపు అన్నారు. ప్రతి బూత్‌లో వచ్చే మెజార్టీనే ఆయా నాయకుల గౌరవం ఇనుమడిస్తుందని, పార్టీ గుర్తింపు లబిస్తుందన్నారు. అంతా ఒక్కటిగా కదులుదామని మధు, అభ్యర్ధి మదన్‌లాల్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉమాశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా మండల నేతలతో నామ సమీక్ష, దిశా నిర్దేశం మండలంలోని గ్రామాలు, బూత్‌ల వారీగా ఎంపీ నామ నాగేశ్వరరావు స్వయంగా సమీక్షించి ఎన్నికలకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో రైతుబందు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు వాంకుడోత్ జగన్‌నాయక్, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, వీరన్న, దుగ్గినేని శ్రీనివాసరావు, దరావత్ మంగీలాల్, జడల వెంకటేశ్వర్లు, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, తోటకూర రాంబాబు, గౌస్‌ఉద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, పాండ్యానాయక్, రంగారావు, జడల వసంత, హన్మకొండ, రమేష్, భాగం నాగేశ్వరరావుతో పాటు వివిద గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వైరా మున్సిపాలిటీలో స్వచ్ఛహిత సేవ



*వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీలో చైర్మన్, కమీషనర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛహిత సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజలందరూ ప్రతిఒక్కరూ చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సైదులు, వార్డు ఆఫీసర్లు అశోక్, మురళి, జవాన్, మున్సిపాల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 4న వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం



*వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:*

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం 4న నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపి నామా నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:*

వైరాలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కమ్మవారి వారి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వైరా టౌన్, రూరల్ అధ్యక్షులు మద్దెల రవి, బాణాల వెంకటేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు, లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి బానోతు మదన్‌లాల్, జిల్లా రైతు సమ్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు హాజరుకానున్నారని, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛతాహి సేవా

*కొణిజర్ల,అక్టోబర్01,ప్రభాతవార్త:*

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తనికెళ్ల గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తుప్పతి మల్లికార్జున్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛతా హి సేవా అని, ప్రధాని నరేంద్రమోడీ తలపెట్టిన ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరంతరం ప్రక్రియగా ఉండాలని, దేశమంతా స్వచ్ఛంగా ఉండటానికి అన్ని రాష్ట్రాలకు స్వచ్ఛభారత్ క్రింద అన్ని గ్రామపంచాయతీలకు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించేందుకు ట్రాక్టర్లను కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకెఎన్ కోఆర్డినేటర్ అన్నవరపు అశోక్, కవిడ రాంబాబు, పొట్లపల్లి నాగార్జున్, శ్రీనివాస, రొంటే కృష్ణ పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్‌కు సన్మానం



*వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికకాబడిన వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, డైరెక్టర్ వేల్పుల మురళిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, నామ నాగేశ్వరరావు, లావుడ్యా రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, మద్దెల రవి, మిట్టపల్లి సత్యంబాబు, వనమా విశ్వేశ్వరరావు, గుమ్మడి రామారావు, దారెల్లి పవిత్రకుమారి, తడికమళ్ళ నాగేశ్వరరావు, బీబాసాహెబ్, మోటపోతుల సురేష్, ఫనితి సురేష్, నందిగామ మనోహర్, రత్నరాజు, క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి...

*కారేపల్లి,అక్టోబర్ 1 ప్రభాతవార్త :*



మాదారం గ్రామ పంచాయితీలో ( కార్యదర్శి పంచాయితీ వర్కర్లు డ్వాక్రా సంఘాల వారి సాయంతో ఒక గంట సేపు శ్రమదానం నిర్వహిం చారు. బీసీ కాలనీ పంచాయితీ ఆఫీస్ రామాలయం సెంటర్ బీసీ కాలనీ పశువైద్యశాల వాటర్ ట్యాంకీల వద్ద పరిశుభ్రం చేశారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల శ్రమదానం చేయడం వల్ల గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ నరేస్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ల శ్రీనివాసరావు, కె అప్పారావు, వెంకన్న, నాగేశ్వరరావు, డ్వాక్రా సంఘాల మహిళలు శారద పాల్గొన్నారు.

## పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం

*కారేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :*

పరిశుభ్రత ఉన్న చోట ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు లు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు కారేపల్లి మండలంలో స్వచ్చత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలు, స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాల ఆవరణలలో పిచ్చి మొక్కలు, తుప్పలు, డొంకలు తొలగించారు. మండల పరిధిలోని కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ ప్రాంతంలో మండల ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చెత్తను తొలగించి మొక్కలను నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....



ఎక్కడైతే పరిశుభ్రత ఉంటుందో, అక్కడే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని , పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచితేనే రోగాలు దరిచేరవన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు మాత్రమే పరిసరాలను శుభ్రపరిస్తే సరిపోదని, ప్రతిరోజు సరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరిసరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దుర్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి యాకల లక్ష్మీ, సంత దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, తోటకూరి పిచ్చయ్య, బానోత్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, ఈజీఎస్ మెట్ సాయమ్మ, గ్రామ పంచాయితీ పాలకవర్గం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం





*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలోని దళితులందరికి దళితబంధు ప్రకటిస్తూ జీవో జారీచేయటం పట్ల ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ నగర్‌లో సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, సంబరాలు జరుపుకోగా, తల్లాడలో టీఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు తేళ్ళూరి రఘు, సంగసాని శ్రీనివాసరావు, దామవరపు నరసింహారావు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి, పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఆర్. వీరమోహన్‌రెడ్డి, భద్రరాజు, జేవీఆర్, జి. వెంకటి, చల్లా నాగులు, జి. శివ తదితరులు పాల్గొన్నారు.

అంజనాపురంలో..

అంజనాపురం గ్రామంలో కేతినేని చలపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.

రామానుజవరంలో...

మండల పరిధిలోని రామానుజవరంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, పూలాభిషేకంతో పాటు పాలాభిషేకం చేసి అభిమానం చాటుకున్నారు.

గొల్లగూడెంలో...

గొల్లగూడెంలో కోడూరి వీరకృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

# మీ అయ్య కన్నా ముందే మంత్రి చేసిన 'తుమ్మల'

**- సత్తుపల్లిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్**

**-రాజీనామా చేసిన 500 మంది తుమ్మల అనుచరులు**



*సత్తుపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి దాతగా పేరు పొందారని, అలాంటి మచ్చ లేని తుమ్మలను సత్తుపల్లి సభలో మంత్రి కేటీఆర్

అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల సత్తుపల్లి నియోజకవర్గంలోని తుమ్మల అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీఆర్ఎస్‌కు బిగ్ షాకే ఇచ్చారు. సత్తుపల్లి మాధురిం పంక్షన్ హాలులో ఆదివారం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు చెందిన తుమ్మల అనుచరులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలుగు దేశం పాలనలో ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మీ అయ్య కేసీఆర్‌కు మంత్రి పధవి ఇప్పించారని, పధవుల కోసం తుమ్మల ఏనాడూ పాకులాడలేదని, అ భివృద్ధితో పాటు ఎలాంటి పధవైనా ఎదుటి వారికి ఇప్పించారు కానీ, పధవీ వ్యామోహానికి ఏనాడు ఎదురు చూడలేదని, ఈ సంగతి గుర్తెరగాలని మంత్రి కేటీఆర్‌కు తుమ్మల అనుచరులు హితవు పలికారు. నియోజకవర్గంలో పలు మండలాల నుండి వచ్చిన తుమ్మల అభిమానులంతా ప్రజలతో వచ్చిన పధవులు, రాజకీయంగా వచ్చిన పధవులకు, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి దాదాపు 500 మంది మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని ప్రకటించారు. తుమ్మల వెంటే మేముంటామని తుమ్మల ఆధ్వర్యంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతామని, సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి తుమ్మలకు బహుమతిగా ఇస్తామని, జై కాంగ్రెస్, జై జై తుమ్మల అనే నినాదాలతో ముక్తకంఠంతో వారు ప్రకటించారు అవినీతికి మచ్చ లేని నాయకుడు తుమ్మల అని, కిరాయికి వచ్చిన జనాన్ని చూసి కేరింతలు కొడుతున్నారని, తుమ్మలపై బహిరంగ సభలో కేటీఆర్ విమర్శించడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు.

2014లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో కూడా బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రాలేదని, అవసరాల కోసం ఆనాడు తుమ్మలని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి ఆయన చరిస్మాను వాడుకొని నేడు విమర్శించడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. 2018లో పాలేరులో ఓడించడానికి కేటీఆర్ చేసిన ద్రోహం అంతా ఇంత కాదని, ఈ సంగతి ప్రజలందరికీ తెలుసని, అయినప్పటికీ తుమ్మల ఒక్క మాట కూడా అనలేదని, కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీకి రాజీనామా చేసిన నిబద్దత గల నిస్వార్ధ ప్రజా సేవకుడు తుమ్మల అని వారు అన్నారు. ఢిల్లీ వీధులలో సారా అమ్ముకున్న చరిత్ర మీ కుటుంబానికి ఉందని, గిరిజన ప్రాంతాలలో గిరిజనుల మధ్య తిరిగే నాయకుడు తుమ్మల అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గోదావరి జలాలు తీసుకొచ్చి ఈ రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరందించాలనే సంకల్పం తుమ్మల కల అని తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడే సీతారామ ప్రాజెక్టు పురుడు పోసుకుందని, స్థానిక నాయకులు ప్రాజెక్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు అన్నారు .స్థానిక ఎమ్మెల్యే పెళ్లిల్లకు, చావులకు నాలుగున్న సంవత్సరాలు హాజరవుతూ నాలుగున్న సంవత్సరాలు కాలం గడిపారని, సీతారామ ప్రాజెక్టుపై దృష్టి పెడితే

ఈ పాటికి ప్రాజెక్టు పూర్తయ్యేదని వారు అన్నారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి తుమ్మలకు బహుమానంగా ఇద్దామని వారు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి ఎవరైనా సరే గెలిపించి తీరుతామని తుమ్మల అభిమానులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నర్సింహారావు, గాదె సత్యం, కూసంపూడి నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, వెల్ది జగన్మోహన్‌రావు, బండి గురునాథరెడ్డి, సర్పంచ్ పాకాలపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి రాచూరి గంగ రాజు, దేవరపల్లి సత్యం,అలవాల కరుణాకర్, కొప్పుల నరేంధర్ రెడ్డి, సీతారామ రాజు, గోదా రాములు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు రవి, గడ్డం అంజి రెడ్డి, పోట్రు సత్య, మోటపోతుల జగన్నాధం, బాదం ప్రభాకర్, ఎస్‌కె. ఖాదర్ తదితరులతో పాటు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

*పెనుబల్లి రూరల్, అక్టోబర్ 1, ప్రభావార్త*

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెలో భాగంగా ఆదివారం నాలుగవ రోజు చెవులో పువ్వులు పెట్టుకొని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు చెలమాల విఠల్ సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ప్రకటించిన రూ. 3 వేల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇవ్వాలని, సామాగ్రి, వంట షెడ్ల నిర్మాణాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, గడిదేపల్లి లక్ష్మి, సుగుణమ్మ, తేజావత్ కమల, కృష్ణమ్మ, గాయం తిరుపతిరావు, బెజవాడ సాయి, శేషు తదితరులు పాల్గొన్నారు.






## విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- శ్రమదానలో సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్**



*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సర్పంచ్ ప్రజలతో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరు తమ తమ నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో ఉన్న మురికి నీటికి ఎప్పటికప్పుడు తొలిగించుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఉప సర్పంచ్ రావూరి ఇశ్రాయేలు, గ్రామ కార్యదర్శి షేక్ సైదులు, విడిసి చైర్మన్ వనిగండ్ల మాధవరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పర కోటేశ్వరరావు, గ్రామపంచాయితీ సిబ్బంది మాగంటి దేవదానం, కట్టా రామారావు, విజయలక్ష్మి, గ్రామ ప్రజలు చుండూరు వెంకటేశ్వరరావు, భారతమ్మ, శైలజ, కృష్ణకుమారి, కొండలరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొండూరు పర్యటన

*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో వివిధ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని ఆశీర్వదించారు. పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మువ్వా విజయబాబు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీను, షేక్ యాకుబ్ పాషా, భూక్యా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎమ్మెల్యే సండ్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం



*కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో ఆదివారం పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో పెద్దకోరుకొండి నుండి పోచారం కాలనీకు రెండు కోట్లతో మంజూరైన మెటల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి సొసైటీ గోడౌన్‌తో పాటు పంచాయితీ కార్యాలయంను ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, పాలెపు రామారావు, ఇస్మాయిల్, బోబోలు లక్ష్మణరావు, మేకల కృష్ణ, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నకోరుకొండి గ్రామంలో ఎమ్మెల్యే సండ్రకు వినూత్నంగా స్వాగతం పలికారు. దళితబంధు ఇచ్చిన దేవుడు కేసీఆర్ అయితే దళితబంధు తెచ్చిన దేవుడు ఎమ్మెల్యే సండ్ర అంటూ అభిమానులు కొబ్బరి కాయలు కొట్టారు.

# మండలంలో ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన

### -ఒక ప్రక్కన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మరొక ప్రక్కన బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు
### -పలు దేవాలయాలు, చర్చిలకు కందాళ భారీగా విరాళాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:* పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర‌రెడ్డి ఆదివారం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. గ్రామాలలో ఒక ప్రక్కన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మరొక ప్రక్కన భారీ సంఖ్యలో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలతో పర్యటన జోరుగా సాగింది. అలాగే, పలు



దేవాలయాలు, చర్చిలకు ఆయన భారీగా విరాళాలను అందచేసారు. తొలుత పైనంపల్లి గ్రామం నందు రూ.34.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పిఏసిఎస్ గోదాం, రైతు సేవా కేంద్రంల భవనాలను డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావుతో కలిసి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ గోదాముల ఏర్పాటుతో ఎరువుల నిల్వకు సౌకర్యం కలగటంతో పాటు అగ్రి అవుట్‌లేట్ల ద్వారా పిఏసిఎస్‌కు లాభాలు వస్తాయని ఆయన చెప్పారు. అలాగే, పిఏసిఎస్ ద్వారా రైతులకు అవసరమైన కొత్త రుణాలు, ఇన్స్‌రెన్స్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. రామచంద్రాపురం గ్రామం నందు పిఏసిఎస్ గోదాం, రైతు సేవా కేంద్రం భవనాలను, సుర్దేపల్లి గ్రామంలో గోదాంను, నాచేపల్లి గ్రామం నందు నూతన



పిఏసిఎస్ గోదాం, ఆఫీసు భవనంలను ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని గంగమ్మతల్లి దేవాలయంకు, చర్చికి ఆయన విరాళాలు అందచేసారు. అలాగే, నాచేపల్లి గ్రామంలో చర్చికి ఆయన విరాళాలు అందచేసారు. ఆతర్వాత, మంగాపురం చినతండాలో నూతనంగా నిర్మించిన మేరమ్మతల్లి, సేవాలాల్ మహరాజ్ దేవాలయాలను ఆయన సందర్శించి విరాళాలను అందచేసారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 13మంది లబ్దిదారులకు గాను రూ.6లక్షల 82వేలు విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. రాయగూడెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు, ముజ్జుగూడెంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు, చర్చికి, నేలకొండపల్లిలో పెంతెకోస్తు చర్చి నిర్మాణం కోసం ఆయన విరాళాలు అందచేసారు. గువ్వలగూడెంలో రామాలయంకు, పీరిల చావడి నిర్మాణంల కోసం ఆయన విరాళాలు అందచేసారు. అంతేకాక, కొరట్లగూడెం గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 76 కుటుంబాలు, రాయగూడెంలోని 16 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువాలను కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి, చెన్నారం, రామచంద్రాపురం పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, వందనం నాగేశ్వరరావు, గూడవల్లి



రామబ్రహ్మం, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్ , నేలకొండపల్లి, అమ్మగూడెం, మంగాపురంతండా, నాచేపల్లి గ్రామాల సర్పంచ్‌లు రాయపూడి నవీన్, గండు సతీష్, భూక్యా సుధాకర్, మండది రాజేష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, వివిద గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, కొండా కనకప్రసాదు, పిన్నబోయిన కోటేశ్వరరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, దేగల మమత, సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేలు, మారగాని పద్మారావు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులలో వృద్దులకు ప్రత్యేక సౌకార్యలు



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :* త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బూతులలో 80సంవత్సరాలు దాటిన వృద్దులకు అంగవైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకార్యలు ఉంటాయని తహాశీల్దార్ పిల్లా రామ్ ప్రసాద్ అన్నారు. కలెక్టర్ విపి గౌతమ్ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ప్రపంచ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా 80సంవత్సరాలు దాటిన వృద్దులకు తిరుమలాయపాలెం హైస్కూల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ పిల్లి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 80సంవత్సరాలు దాటిన వృద్దులకు అంగవైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలతో పాటు పోసల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించారు. ఒక్కరు తమ అమూల్యామైన ఓటును ఎన్నికల్లో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. సమాజంలో ఎంతో కీలకంగా ఉన్న ఓటును కొందరు సద్వినియోగం చేసుకోవట్లేదని ఎన్ని పనులు ఉన్నా ఎన్నికల సమయానికి ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా అయినా ఓటును వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ నర్సింహా రావు, సూపర్‌వైజర్ లక్ష్మణ్, రెవిన్యూ ఇన్సిపెక్టర్‌లు లహరి వీరయ్య, బిఎల్‌వో గీత, రెవిన్యూ సిబ్బంది అజీజ్, వార్డుమెంబర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనులు స్వేచ్ఛ జీవితానికి భారత రాజ్యాంగమే

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :* భారతరాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత సమాజానికి దిక్సూచి అయినటువంటి డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చిలకబత్తిని కనకయ్య అధ్యక్షతనలో ముఖ్య అతిథులుగా హాజరైన విగ్రహ దాత, బిజి క్లైమెంట్ పాల్గొని ముందుగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ కడు నిరుపేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిద్రలేని రాత్రులు గడుపుతూ పస్తులుంటూ ఒక విద్య ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందనే సంకల్పంతో కష్టపడి చదివి భారత రాజ్యాంగానికి అధ్యక్షుడిగా ఉండి చేసినటువంటి పోరాటాలను త్యాగాలను ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి అధ్యక్షుడు కాకపోతే బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు అగమ్య గోచరంగా చీకటి బ్రతుకులు బ్రతకాల్సి వచ్చేదని, అన్నారు. అంబేద్కర్ లేకుంటే నూతన భారతదేశ నిర్మాణం జరిగేది కాదని దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులు విధులు, రాజ్యాంగబద్ధం చేసింది. అంబేద్కర్ లేకుంటే నూతన భారతదేశ నిర్మాణం జరిగింది. కాదని దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులు విధులు రాజ్యాంబద్ధం చేసింది. అంబేద్కర్ అని గుర్తు చేస్తున్నారు. నేటి యువతరానికి అనేక సూచనలు, సలహాలు సూచించారు. అంబేద్కర్ చేసిన పోరాటాలు త్యాగాలు ఉద్యమాలు అనుభవించిన పేదరికాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహాన్ని నిర్మించేందుకు స్థలాన్ని ఇచ్చిన రావుల వెంకయ్య, సింగరేణి కాంగ్రెస్ జనరల్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్, ఎంపీటీసీ ఎర్ర పుష్పలత, పాపిరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, రావుల వెంకటరామిరెడ్డి, ముదిరెడ్డి లచ్చిరెడ్డి, యూనిట్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్, జిల్లా కార్యదర్శి ఉమ్మడి కనకరాజు, గులగట్టు ఎల్లయ్య, డిట్రైర్డ్ లెక్చరర్ సుఖ బోగి కోటేశ్వరరావు, ఎన్ఎస్ కెనాల్ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ మేడికొండ శౌరి తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:* నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది రోగులకు డాక్టర్‌లు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ శిబిరంలో మెడ్విన్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు డాక్టర్ సిహెచ్ రంజిత్‌రావు, టివి రవికుమార్, సిబ్బంది రోగులకు సేవలు అందించారు. ఈ శిబిరంలో చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చినలింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, మచ్చా రఘుపతిరావు, పొన్నగాని శ్రీనివాసరావు, కనపర్తి కోటేశ్వరరావు, ఏటుకూరి ప్రకాషరావు, బోనగిరి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు సంఘీభావంగా పాదయాత్ర



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:* టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చంద్రబాబునాయుడు అభిమానులు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఎమ్మార్పీఎస్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి నందు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ప్లేకార్డులు చేతబటి నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, నాయకులు నూక హనుమంతరావు, గోగినేని వెంకట సీతారామారావు, సూరపనేని రామకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, వంగవేటి కిశోర్, తీగ వెంకేశ్వర్లు, బండారు రాంబాబు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడికత్తుల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలకు బియ్యం అందజేత

*కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:* గత 21 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు మధ్యాహ్న సమయంలో భోజనం కొరకు జడ్‌పిటిసి,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ 50కిలోల బియ్యంను స్వచ్ఛందంగా ఆదివారం అందజేశారు. అంగన్వాడీల సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించి సర్కార్ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.అంగన్వాడీ టీచర్లు,ఆయాలు గ్రామాల్లో మొదటి గురువులు అన్నారు.వారిపై భరోసాతో తల్లిదండ్రులు ఎవరి పనులు వారు నిర్భయంగా చేసుకోగలుగుతున్నారని, .రూ.26వేలు ప్రతి నెల చెల్లించాలని అన్నారు.అంగన్‌వాడీలకు అండగా ఉంటాం అన్నారు.న్యాయమైన కోరికలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని స్పష్టం చేశారు.కాగా బియ్యం అందజేసినందుకు అంగన్‌వాడీలు జడ్‌పిటిసి ప్రవీణ్‌నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు,యూనియన్ ప్రతినిధులు,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రామనామంతో మారు మోగిన భద్రాద్రి

-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం
-అధిక సంఖ్యలో వీక్షించిన తరించిన భక్తజనం
-పటిష్ట ఏర్పాటు చేపట్టిన దేవస్థానం సిబ్బంది





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణం లోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులం దరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారు లందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచ నలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమా దేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్య లు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహ నాల లో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

## మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనధికాలంలో అభివృద్ధి

-మంత్రి పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఖమ్మాన్ని ఉన్నత స్థితికి తీసుకురావడం గర్వంగా ఉంది
-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం రూ.1.47 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్ నందు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ(వీడీఎఫ్) రోడ్స్‌ను ప్రారంభించా రు. అనంతరం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, మున్సిపల్ సాధారణ నిధులు రూ.32.96 లక్షలతో ఏర్పాటు చేసిన పార్క్‌ను ప్రారంభించారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.10లోఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 31వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.47కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేవలం నాలుగేళ్ల వ్యవధిలో రాష్ట్రంలో ఎక్కడ జరగనంత అభివృద్ధి అనతికాలంలోనే చేసి చూపించామని, కనీసం నడవడానికి కూడా సరైన రోడ్డు మార్గం లేని పరిస్థితుల నుండి నేడు అన్ని ప్రధాన రహదారులు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు ఏర్పాటు చేసి, అన్ని గల్లీలలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్లు నిర్మించి ప్రజా రవాణాను మెరుగు పరచడం జరిగిందన్నారు. ప్రజలు ఇది గమనించాలని కోరారు. ప్రతి ఇంటి ముందు సీసీ డ్రైన్‌లతో పాటు సీసీ రోడ్లు ఉన్నాయని, వీటితో పాటు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందించడం జరిగిందన్నారు. మంత్రి పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఖమ్మం నగరాన్ని ఉన్నత స్థితికి తీసుకురావడం గర్వంగా ఉందని, వేల కోట్లు నిధులు ఇస్తు నన్ను ప్రోత్సహించిన సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు అని అన్నారు. ఇంకా మరింత అభివృద్ధి జరగాలన్న, మరిన్ని సౌకర్యాలు, వసతులు రావాలన్న వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈ ధరణి, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్లు మందడపు లక్ష్మీ మనోహర్, తోట ఉమారాణి వీరభద్రం, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, రమాదేవి, దండగల రాంబాబు, వేముల వీరయ్య, వల్లేపు భద్రం, తమ్మిశెట్టి గోవింద్, వల్లెపు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి

పినపాక, అక్టోబర్ 01, ప్రభాతవార్త
జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మండలానికి చెందిన కీసర సుధాకర్‌రెడ్డి ఎన్ని కయ్యారు. భద్రా చలం లో జరిగిన జిల్లా ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్ని కల్లో 17 మండలాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు పాల్గొని ఎన్నిక నిర్వహించగా కీసర సుధాకర్ రెడ్డి గెలుపొందినట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, గౌరవాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నర్సింహారావు, షరీఫ్, గుణగంటి సారయ్య, ఆరేపల బాబాయ్, వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు సర్వేస్, శ్యామ్, సత్యం, మహబూబాద్ అధ్యక్షులు నీలం రమేష్, మాజీ అధ్యక్షులు మారుతి ప్రకాశ్, 17 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధికే ప్రజల బ్రహ్మారథం

-ఎన్నికలలో బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
-రూ.2.5కోట్ల వ్యయం గల సీసీ రోడ్లు ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలం కోయగూడెం, తాళ్ళగొమ్మూరు, సారపాక గ్రామపంచాయతీలలో సుమారు రూ.2.5కోట్లతో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన 46 సీసీ రోడ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై బైక్‌పై విస్తృతంగా పర్యటిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని సంక్షేమంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలతో రాష్ట్రం పచ్చగా కళకళాడుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తున్నదని అన్నారు.

## రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భద్రాద్రి జిల్లాకు 32 పతకాలు

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 01, ప్రభాతవార్త



సెప్టెంబర్, 30, అక్టోబర్ 1న జరిగిన కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్‌లో భద్రాద్రి జిల్లా అథెట్లు 35 మంది పాల్గొని 32 పతకాలు గెలుపొందారని జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ స్టేడి యంలో జరిగిన పోటీల్లో జిల్లా జట్టు పాల్గొని 32 పతకాలు సాధించినట్టు తెలిపారు. ఇందులో 7 బంగారు, 16 రజిత పతకాలు, 9 కాంస్య పతకాలు గెలుఎుఎుపొందినట్టు తెలిపారు. పాల్వంచకు చెందిన అభినవ నాయక్ లాంగ్ జంప్‌లో బంగారు పతకం, 400 మీటర్ల హర్డిల్స్ పరుగు పందెంలో రజిత పతకం, జి. సిద్దివినయ్, హైజంపులో బంగారు పతకం మరియు ట్రిపుల్ జంపులో రజిత పతకం, కొత్తగూడెంకు చెందిన జరుపుల దీక్షిత్, షాట్‌పుట్‌లో బంగారు పతకం, ఎం. సంగీత 5000 మీటర్ల నడకలో బంగారు పతకం, ఎ.వందన డిస్కస్‌గ్రోలో బంగారు పతకం మరియు షాట్‌పుట్‌లో రజిత పతకం, ఎం.ఇందు 3000 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, మరియు 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, భద్రాచలానికి చెందిన వర్ష రాజు, 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం మరియు 400 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, షేక్.అమెరిన్ 80 మీటర్ల హర్డిల్స్‌లో రజిత పకం, టేకులపల్లికి చెందిన బానోతు పవన్ కల్యాణ్ 400 మీటర్ల హర్డిల్స్ రజిత పతకం, రుద్రంపూర్‌కు చెందిన పిఎస్.అభిలాష్ 200 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, పాల్వంచకు చెందిన పి.పిన్నాస్ లాంగ్‌జంపులో రజిత పతకం, ఎం.రితీష్ హైజంపులో రజిత పతకం, ప్రణయ్ నాయక్ 80 మీటర్ల హర్డిల్స్‌లో రజిత పతకం, ఎం.సంగీత, ఎం.ఇందు, ఎం.సింధు, టి.శ్రీతేజ మెడ్లి రిలేలో రజిత పతకం, రామవరానికి చెందిన షేక్.రియాజ్‌పాషా షాట్‌పుట్ మరియు డిస్కస్త్రోలో రెండు కాంసనయ పతకాలు, పాల్వంచకు చెందిన బి.దేఫేష్ సౌమిత 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం, ఎం.అఖిల 3000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, టి.శ్రీ తేజ 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, అభినవ నాయక్, బి.దేఫేష్, ఎం.అఖిల, ప్రేమ్ కుమార్‌లు మెడ్లి రిలేలో కాంసనయ పతకం గెలుపొందారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కోచ్‌లు డి.మల్లిఖార్జున, పి.నాగేందర్, గిరిప్రసాద్, శివలను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ జివికె.మనోహరరావు, అధ్యక్షులు గొట్టపు రాధాకృష్ణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.